

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 104 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 20 ఆగస్టు 2025 | వెల : 4/-



# రోడ్డెక్కుతున్న రైతులు

- విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారు
- రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కేటాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండగడుతూ ఢిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకోవచ్చే పనిలో ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు
- వ్యాపారస్తులు సైతం కృత్రిమ కొరత సృష్టించే అవకాశాలు

హైదరాబాద్

రాష్ట్రం ప్రస్తుతం యూరియా సంక్షోభంలో చిక్కుకుంది. విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారని, వ్యాపారస్తులు సైతం కృత్రిమ కొరత సృష్టించే అవకాశాలున్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కేటాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండగడుతూ, ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకోవచ్చే పనిలో ఉండగా, రాష్ట్రంలో అధికారపార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెట్టీ రాష్ట్రం నుంచి ప్రతినిధి వహిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై విరుచుకుపడుతున్నారు. రాష్ట్రానికి తీసుకురావాల్సిన యూరియా కేటాయింపులను తీసుకు రావడంలో విఫలమయ్యారని, రైతుల బాధలు పట్టించుకోవడం లేదని విమర్శలకు దిగుతున్నారు. మరోవైపు ప్రస్తుత పరిస్థితిని అంచనా వేస్తూ యూరియా నిల్వలను ఏవిధంగా ఉపయోగించుకోవాలని విషయాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణరావుతో కలిసి కలెక్టర్లతో హుటాహుటిన వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడంతో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాలని ప్రభుత్వం చెబుతోంది.చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. - మిగతా3లో



## అమెరికా సుంకాల ప్రభావం.. రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు

- టారిఫ్‌లు కొనసాగితే వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాలకు కష్టాలు
- ఆటో విడిభాగాల తయారీ, ఎంఎస్‌ఎంఈలకూ ఇబ్బందులే
- ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆందోళనలపై నిపుణులు

### రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల

# నేతలంతా కలిసి రావాలి

- ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి
- ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది
- రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు
- తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి



హైదరాబాద్

దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శ న్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యా ణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో - మిగతా3లో



### మతం ఆధారంగా రిజర్వేషన్లకు

# బీజేపీ వ్యతిరేకం

- రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా జరగడం లేదు
- ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు



## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

- 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం
- నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే 2019-21 నివేదికలో వెల్లడి

# సైబర్ మోసగాళ్ల నుండి రూ.5489 కోట్ల స్వాధీనం

- 12 లక్షలకుపైగా మొబైల్స్ బ్లాక్
- 13 లక్షలకుపైగా బ్యాంకు అకౌంట్ల సీజ్
- సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (అమో) కార్యకలాపాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్షలో అధికారుల వెల్లడి
- ఆ సొమ్మును త్వరగా బాధితులకు అందేలా రూల్స్ ను సులభతరం చేయాలని ఆదేశం
- మహిళలు, చిన్నారులు లక్ష్యంగా సాగే ఆన్‌లైన్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరిన కేంద్ర మంత్రి





హైదరాబాద్

సైబర్ మోసాలపై స్థానిక భాషల్లో విస్తృత ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరిన బండి సంజయ్‌సైబర్ మోసగాళ్ల నుండి ఇప్పటి వరకు రూ.5489 కోట్లను రికవరీ చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ సొమ్మును బాధితులకు రీఫండ్ చేసేలా నిబంధనలను సులభతరం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కేసుల్లో సైబర్ కమాండోల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో సైబర్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ డివిజన్ (అమో) కార్యకలాపాలను - మిగతా3లో



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

- జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం.
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన
- ఇండియా కూటమి తరపున అభ్యర్థి ఎవరనే దానిపై గత మూడు రోజులుగా ఉత్కంఠ



## నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే.. భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారు.
- రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారు.

# అమెరికా సుంకాల ప్రభావం..
# రిస్క్‌లో 3 లక్షల ఉద్యోగాలు

**న్యూఢిల్లీ :** అమెరికాలోకి వచ్చే భారతీయ వస్తూత్పత్తులపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు.. లక్షల్లో ఉద్యోగాలను ప్రమాదంలో పడేస్తున్నాయి. టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే దేశీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారిప్పుడు. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌పైనే ప్రధానంగా ఆధారపడిన భారత వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 3 లక్షలదాకా ఉద్యోగాలు రిస్క్‌లో పడవచ్చని అంచనా వేస్తుండటం గమనార్హం.
.దేశంలో పెద్ద ఎత్తున ఉండే డిమాండ్, అమెరికాయేతర దేశాలకు భారీగా జరుగుతున్న ఎగుమతుల వల్ల సుంకాల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోదని కొందరు చెప్తున్నా.. మెజారిటీ విశ్లేషకులు మాత్రం కీలక రంగాలు కుదేలేనన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. వాహన విడిభాగాల తయారీ సంస్థలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్‌ఎంఈ)లు ఒడిదొడుకులకు గురి కావచ్చంటున్నారు. ఔషధ రంగం వంటి ఒకట్రెండు ఇండస్ట్రీలపై టారిఫ్‌ల ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చంటూనే.. చివరకు ఐటీ సేవలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) కూడా ప్రభావితం కావచ్చని చెప్తుండటం ఆందోళనల్ని రేకెత్తిస్తున్నది. కొత్త కొలువుల్లేవ్.. పాత పనులుండవ్ భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల ఎగుమతుల్లో మెజారిటీ వాటా అమెరికాదే. అందుకే ఆ దేశం టారిఫ్‌లు ఇప్పుడు ఈ



రంగాల్లో ప్రకంపనల్ని పుట్టిస్తున్నాయి. పెరిగే సుంకాల భారం.. అమెరికాలో భారతీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల వస్తూత్పత్తుల ధరల్ని పెంచగలవు. ఇదే జరిగితే మార్కెట్‌లో అమ్మకాలు పడిపోతాయి. ప్రత్యామ్నాయంగా అమెరికన్లు ఇతర దేశాల నుంచి వస్తున్న వస్త్ర, రత్నాలు-ఆభరణాల వైపు చూసే వీలున్నది. దీంతో క్షీణించే ఎగుమతులు.. ఉత్పత్తి తగ్గుదలకు దారితీస్తే అంతిమంగా వ్యయ నియంత్రణ, ఉద్యోగుల తొలగింపులు, నష్టాల్లో ఉన్న సంస్థల మూసివేతలే ఉంటాయని ఆయా రంగాల నిపుణులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే సుంకాలు ఇలాగే కొనసాగితే దేశీయ వస్త్ర, రత్నాలు-ఆభరణాల రంగాల్లో 2 నుంచి 3 లక్షల ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డట్టేనని అంచనా వేస్తున్నారు. ఇక ఉన్న ఉద్యోగాలనే తీసేసే కంపెనీలు.. కొత్తగా నియామకాలకు ఎందుకు వెళ్తాయని కూడా ప్రశ్నిస్తున్నారు. దీంతో ఉద్యోగావకాశాలూ సన్నగిల్లుతాయని పలువురు పేర్కొంటున్నారు. తాత్కాలిక, కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో లాజిస్టిక్ వర్కర్లు, షాప్-ఫ్లోర్ వర్కర్లు, సేల్స్ సిబ్బందికి ఇబ్బందులేనన్న అంచనాలున్నాయి. టెక్స్‌టైల్స్, ఆటో కంపోనెంట్స్, వ్యవసాయ, రత్నాలు-ఆభరణాల రంగాలు అమెరికా సుంకాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే వీలున్నది. టారిఫ్‌లు 6 నెలలు ఇలాగే ఉంటే అత్యధికంగా జీవనోపాధినిస్తున్న వస్త్ర పరిశ్రమల్లో లక్ష ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉన్నది. సూరత్, ముంబై సీప్జ్ వంటి రత్నాల హబ్‌ల్లోనూ పెద్ద ఎత్తున ఉద్యోగులు రిస్కును ఎదుర్కొంటారు. ఎలక్ట్రానిక్స్, రత్నాలు-ఆభరణాలు, టెక్స్‌టైల్స్, వాహన విడిభాగాలు, తోలు, పాదరక్షలు, రొయ్యలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు అమెరికా టారిఫ్‌లతో ప్రభావితం అవుతాయి. ఇప్పటికే ఆయా రంగాల్లోని కంపెనీలు వ్యయ నియంత్రణ చేయడం, కొత్త నియామకాల ప్రక్రియను ఆపేస్తున్నాయి.

## ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన అనీమియా

**న్యూ ఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా అనీమియా పెద్ద సమస్యగా మారింది. ప్రత్యేకంగా భారతీయ మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (జాతఆరా-5) 2019?21 నివేదిక ప్రకారం.. 15-49 ఏళ్ల వయస్సున్న భారతీయ మహిళలలో సుమారు 57 శాతం అనీమియాతో బాధపడుతున్నారని తెలుస్తోంది. అంటే ప్రతి 10 మహిళల్లో 6 మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. గర్భిణుల్లో ఈ సంఖ్య సుమారు 52 శాతంగా ఉంది. అదేవిధంగా 15-19 ఏళ్ల యువతిలోనూ సగటున సగానికిపైగానే ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు పేర్కొంటున్నాయి.

**అనీమియా అంటే ఏంటి..?**

అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండటం. హిమోగ్లోబిన్ మన శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్‌ను పంపే ముఖ్యమైన ప్రోటీన్. హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే శరీరం అలసటగా, బలహీనంగా మారుతుంది. పనిలో ఆసక్తి తగ్గిపోతుంది. గర్భిణుల్లో అయితే ఇది గర్భస్రావం, తొందరపుట్టే ప్రమాదం పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు భారతీయ మహిళలలో అనీమియా చాలా సాధారణమై ఉందని, ఇది రోజురోజుకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఐరన్ లోపమేనని పేర్కొంటున్నారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు, దురాలవాట్లు, సామాజిక కారణాలు కూడా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. సరైన ఆహారం తీసుకోవడం, వైద్యుల సూచనల మేరకు సప్లిమెంట్స్ తీసుకోవడం, అనీమియా గురించి సరైన అవగాహన ఉంటే సమస్యకు అడ్డుకట్ట




వేయొచ్చని చెబుతున్నారు.

**అనీమియాపై ఉన్న అపోహలు.. వాస్తవాలు..**

అనీమియాపై ఉన్న అపోహలను తొలగించాలని వైద్యులు పేర్కొంటున్నారు. చాలామంది అనీమియా ఐరన్ కొరత వల్లే కలుగుతుందని అపోహ ఉన్నది. అయితే, అనీమియా అంటే ఐరన్ శరీరంలో ఐరన్ లెవల్స్ తగ్గిపోవడమేనని చాలామంది అనుకుంటారు. కానీ, ఇది పూర్తిగా నిజం కాదు. అనీమియా అంటే రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం. ఐరన్ కొరత అనేది ప్రధాన కారణాల్లో ఒకటి. ఫోలిక్ ఆసిడ్, విటమిన్ ౹12 లాంటి పోషకాల కొరత కూడా కారణం అవుతుంది. అదేవిధంగా మలేరియా, తలసేమియా వంటి వ్యాధులూ సైతం అనీమియాకు దారి తీస్తాయి. ఐరన్ కొరత వల్ల ఏర్పడే అనీమియా మొత్తం కేసుల్లో సుమారు 50 శాతమే అని అధ్యయనాలు సూచిస్తున్నాయి.సహారులు కాకపోవడం వల్ల అనీమియా వచ్చే ప్రమాదం ఉంటుందనేది అపోహ కూడా ఉంది. మాంసాహారంలో ఐరన్ ఎక్కువగా ఉండడంతో, మాంసాహారం తినని వారంతా తప్పనిసరిగా అనీమియా బారినపడుతుంటారని చాలామందిలో అభిప్రాయం ఉంది. ఇది పూర్తిగా నిజం కాదు. మాంసాహారం తింటే ఐరన్ లభిస్తుంది. మాంసం, చేపలు తినని వారిలో లోపం ఖచ్చితంగా ఉంటుందని తరచూగా నమ్ముతారు. ఇందులో సగం మాత్రమే నిజం ఉంది. మాంసాహారం తినడం వల్ల అవసరాలు తీరుతాయి. కానీ శాకాహారులకు రక్తహీనత ఖచ్చితంగా వస్తుందని కాదు. శాకాహారంతోనే రక్తహీనతను తగ్గించొచ్చు. బజ్రా, రాగి, పప్పులు, సోయా, పచ్చి కూరగాయలు, బెల్లం, నువ్వులు, డ్రై ఫ్రూట్స్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.అలాగే, రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం వల్లే అనీమియా వస్తుందని మరో అపోహ సైతం ఉంది. ఇదేం పెద్ద సమస్య కాదని భావిస్తుంటారు. దాంతో అనీమియాను చాలా తక్కువగా అంచనా వేస్తుంటారు. కానీ, ఇలాంటి ఆలోచనలు పూర్తిగా తప్పని నిపుణులు పేర్కొంటున్నారు. అనీమియా శరీరంలో అలసట, తలనొప్పి, దృష్టి సమస్య, పనితీరు తగ్గడం తదితర సమస్యలకు కారణమవుతుంది. గర్భిణుల్లో దీని ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. బిడ్డ తక్కువ బరువుతో పుట్టే ప్రమాదం.. ముందస్తుగానే పిల్లలు జన్మించడం, ఇతర సమస్యలు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే ఏదైనా ఛాయిలో అనీమియా ఉన్నట్లయితే వెంటనే గుర్తించి చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అనీమియా పెరుగుతున్న ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని, సమాజంలో ఉన్న అపోహాలను తొలగించి సరైన ఆహారం, వైద్య సహాయం తీసుకోవడంతో పాటు అవగాహన పెంచుకోవడం వల్ల సమస్య నుంచి బయటపడే అవకాశాలుంటాయని పేర్కొంటున్నారు.

## 40 అంతస్తుల భవనమంత పొడవైన రాకెట్ నిర్మిస్తున్నాం..
# వెల్లడించిన ఇస్రో చీఫ్ నారాయణన్

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చీఫ్ వీ నారాయణన్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్రో 40 అంతస్తుల భవనం అంత పొడవైన రాకెట్‌ను నిర్మిస్తుందని.. 75 టన్నుల పేలోడ్‌ను తక్కువ ఎత్తులోని భూకక్ష్యలోకి తీసుకెళ్లగలదని తెలిపారు. ఆయన హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఏడాది ఇస్రో నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ వంటి ప్రాజెక్టులను చేపట్టనుందని పేర్కొన్నారు. భారతీయ రాకెట్ ద్వారా 6,500 కిలోల అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. దక్షిణ ఏపీజే అబ్దుల్ కలాం తయారు చేసిన మొదటి లాంచర్ 17 టన్నుల బరువు కలిగి ఉండేదని.. ఇది 35 కిలోల పేలోడ్‌ను భూమి దిగువ కక్ష్యకు పంపేదన్నారు. ఈ రోజు మనం 75వేల కిలోల పేలోడ్‌ను



పంపగల రాకెట్‌ను తయారు చేస్తున్నామని.. దీని ఎత్తు 40 అంతస్తుల భవనం అంత ఎత్తులో ఉంటుందని చెప్పారు. ఈ సంవత్సరం ఇస్రో భారత నావికాదళం కోసం నిర్మించిన టెక్నాలజీ ప్రదర్శన ఉపగ్రహంచ మిలిటరీ కమ్యూనికేషన్ ఉపగ్రహం %+నాూ-7=% ను ప్రయోగించాలని యోచిస్తున్నట్లు నారాయణన్ వెల్లడించారు. ఇది ప్రస్తుత %+నాూ%-7 (రుక్మిణి) ఉపగ్రహాన్ని భర్తీ చేయనుందని వెల్లడించారు. ప్రస్తుతం అంతరిక్షంలో కక్ష్యలో భారత్ 55 ఉపగ్రహాలను కలిగి ఉందని, రాబోయే మూడు-నాలుగు సంవత్సరాలలో ఇది మూడు రెట్లు పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్‌కు గౌరవ డాక్టరేట్‌ని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. భారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి నారాయణన్ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

## 'నేను మారాను.. మీరే ఏం మారలేదు'.. నవ్వులు పూయించిన జెలెన్‌స్కీ-ట్రంప్

వైట్‌హౌస్ వేదికగా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య జరిగిన శాంతి చర్చలలో ఆసక్తికర ఘటనలు చోటు చేసుకున్నాయి. జెలెన్‌స్కీ సూట్ అద్భుతంగా ఉందంటూ అమెరికా మీడియా ప్రతినిధు లు పేర్కొనగా.. తాను అదే చెప్పానంటూ ట్రంప్ అనడంతో నవ్వులు విరబూశాయి. మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు సోమవారం ఒవెల్ ఆఫీస్‌లో ట్రంప్-జెలెన్‌స్కీ, ఈయూ దేశాధినేతల మధ్య జరిగిన తాజా భేటీ పూర్తిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది. అధ్యక్షులు ఇద్దరూ యుద్ధం ముగింపు ప్రయత్నాలపై సానుకూల ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో.. "ఈ సూట్‌లో మీరు అద్భుతంగా కనిపిస్తున్నారు. బాగున్నారు" అని గతంలో జెలెన్‌స్కీని విమర్శించిన బ్రియాన్ గ్లెన్ ప్రశంసలు కురిపించడం విశేషం. ట్రంప్ వెంటనే జోక్యం చేసుకొని.. గతంలో మీపై మాటలతో దాడి చేసింది కూడా ఈ విలేకరేనని చెప్పారు. "అవును నాకు గుర్తుంది" అని జెలెన్‌స్కీ బదులిచ్చారు. ఆ వెంటనే 'మీరు అదే సూట్‌లో ఉన్నారు. నేను



మాత్రం మార్చుకున్నాను' అని గ్లెన్‌ను ఉద్దేశిస్తూ జెలెన్‌స్కీ చెప్పడంతో ట్రంప్‌తో పాటు అక్కడ ఉన్నవారంతా నవ్వుల్లో మునిగిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ట్రంప్‌జెలెన్‌స్కీలు వైట్‌హౌస్‌లో భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ సమావేశం వాడీవేడిగా జరగడంతో అప్పుడు జెలెన్‌స్కీ వేసుకున్న డ్రెస్‌పై అమెరికా అధ్యక్షుడు సహా అక్కడి మీడియా విమర్శలు గుప్పించింది. టీ షర్టుతోనే వైట్‌హౌస్‌లో అధికారిక భేటీలో పాల్గొనడం విమర్శలకు కారణమైంది. ఆక్రమంలో కన్జర్వేటివ్ రిపోర్టర్ బ్రియాన్ గ్లెన్.. "మీరెందుకు సూట్ వేసుకోలేదు? దేశంలోనే అత్యున్నత కార్యాలయాన్ని మీరు గౌరవించడం లేదని అనేకమంది అమెరికన్లు అనుకుంటున్నారు. అసలు మీకు సొంత సూట్ ఉందా?" అని జెలెన్‌స్కీని నేరుగా ప్రశ్నించారు. దానికి జెలెన్‌స్కీ బదులిస్తూ.. యుద్ధం ముగిసిన తర్వాత సూట్ వేసుకుంటానని వివరించారు. ఇక.. తాజా భేటీలో.. జెలెన్‌స్కీ భార్య ఒలెనా జెలెన్‌స్కా రాసిన ఓ లేఖను ట్రంప్‌కు బహుకరించారు. "ఇది నా సతీమణి, ఉక్రెయిన్ ప్రథమ మహిళ రాసిన లేఖ. కానీ, ఇది మీకు కాదు.. మీ భార్య కోసం" అనడంతో అక్కడ నవ్వులు విరబూశాయి. రాజకీయాల్లోకి రాకముందు జెలెన్‌స్కీ సినిమాలు, స్టేజ్ షోల్లో నటించేవారు. అలాగే.. ఒలెనా ఒక రచయిత్రిగా, సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందారు.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి



**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరనేదానిపై ఊహాగానాలకు ఇండియా కూటమి తెర దించింది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి(79) పేరును ఖరారు చేసింది. మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ ప్రకటన చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం. వ్యవసాయ కుటుంబంలో జన్మించారాయన. ఉస్మానియా యూనివర్సిటీలో(1971లో) చదివారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2007 జనవరి 12న సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. నాలుగున్నరేళ్లు సుప్రీం కోర్టులో పని చేశారు. నల్లధనం కేసులపై కేంద్ర ప్రభుత్వ అలసత్వాన్ని విమర్శిస్తూ, ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే.. సాల్వా జుడుమ్ (మావోయిస్టులపై చర్యల కోసం గిరిజన యువకులను నియమించడం) చట్టవిరుద్ధమని తీర్పు ఇచ్చారు. 2011 జూలై 8న సుప్రీం కోర్టు జడ్జిగా పదవీ విరమణ చేశారు. రిటైర్ అయ్యాక.. గోవాకు మొట్టమొదటి లోకాయుక్త చైర్మన్‌గా పని చేశారు. 2024 డిసెంబర్‌లో హైదరాబాద్ అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ %ఓ% మీడియేషన్ సెంటర్ శాశ్వత ట్రస్టీగా బాధ్యతలు చేపట్టారు. ఎన్డీయే కూటమి తరఫున బీజేపీకి చెందిన రాధాకృష్ణన్ పేరు ఖరారైన సంగతి తెలిసిందే. అయితే.. ఇండియా కూటమి తరఫున అభ్యర్థి ఎవరనే దానిపై గత మూడు రోజులుగా ఉత్కంఠ నెలకొంది. తెరపైకి తమిళనాడుకు చెందిన ఇద్దరి పేర్లతో(ఓ రాజకీయ నేత, ఓ పొలిటీషియన్) పాటు గాంధీ మనవడు తుషార్ గాంధీ పేర్లు కూడా వచ్చాయి. చివరకు ఆ ఉత్కంఠకు తెర దించుతూ న్యాయకోవిదుడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఖరారు చేసింది. ఈ నెల 21వ తేదీన ఆయన నామినేషన్ వేయనున్నారు.

**గట్టి పోటీ.. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి పేరు ఖరారు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రొఫైల్..**

1946, జూలై 8న రంగారెడ్డి జిల్లా కందుకూరు రెవెన్యూ మండలం ఇబ్రహీంపట్నం తాలూకా ఆకుల మైలారం గ్రామంలో జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. హైదరాబాద్‌లో చదువుకుని.. ఉస్మానియా వర్సిటీ నుంచి న్యాయ విద్య పూర్తి చేశారు. 1971లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి చాంబర్‌లో జూనియర్‌గా పనిచేశారు. సిటీ సివిల్ కోర్టు(హైదరాబాద్), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు కేసుల్లో సమర్థవంతమైన వాదనలు వినిపించారు. 1988, ఆగస్టు 8న హైకోర్టులో రెవెన్యూ శాఖ ప్రభుత్వ న్యాయవాది(1988%-%1990)గా నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా స్వల్పకాలం విధులు నిర్వర్తించారు. ఏవీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలకు కార్యదర్శిగా, కరస్పాండెంట్‌గా పనిచేశారు. 1993%-%94 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1993 జనవరి 8న ఉస్మానియా విశ్వవిద్యాలయం లీగల్ అడ్వైజర్, స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. 1995, మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005, డిసెంబర్ 5న ప్రధాన న్యాయమూర్తిగా గౌహతి హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2007, జనవరి 12న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011, జూలై 8న పదవీ విరమణ పొందారు.ం

## నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు

**ఢిల్లీ:** మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశాన్ని రెండుసార్లు విభజించారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే.. భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారన్నారు. దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. కొంత కాలానికి పాకిస్తాన్‌తో తాను చేసుకున్న సింధూ నది ఒప్పందం వల్ల 80 శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయని.. భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదనే విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయ్యిందని..ఎన్డీఏ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు

## భారత్-చైనా సంబంధాల్లో మరో మలుపు..
## ఎరువుల సరఫరాకు చైనా ఓకే

**న్యూఢిల్లీ:** భారత్-చైనా సంబంధాలు ఉద్రిక్తతల దశ నుంచి సాధారణ స్థాయికి క్రమంగా చేరుకుంటున్నాయి. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాంగ్ యి తమ దేశం భారత్‌కు అవసరమైన ఎరువులు, అరుదైన భూ



ఖనిజాలు, టన్నెల్ బోరింగ్ యంత్రాలు (టీబీఎం) సరఫరాను తిరిగి ప్రారంభిస్తుందని హామీ ఇచ్చారు. గత నెలలో జైశంకర్ తన చైనా పర్యటనలో.. యూరియా, అరుదైన భూ ఖనిజాలు, టీబీఎం సరఫరాల అంశాన్ని చైనా మంత్రి వాంగ్ యి దగ్గర ప్రస్తావించారు. దీనికి ఇప్పుడు చైనా మంత్రి సానుకూలంగా స్పందించారు. కాగా తైవాన్ విషయంలో భారత వైఖరిలో ఎటువంటి మార్పు లేదని విదేశాంగ మంత్రి జైశంకర్ చైనా ప్రతినిధి ఎదుట స్పష్టం చేశారు. చైనా ఏదాదిగా భారత దిగుమతులపై బ్రేక్ వేసింది. అయితే ఇప్పుడు తాజాగా చైనా తమ దేశపు ఎరువులు, టీబీఎం, అరుదైన భూ ఖనిజాలను సరఫరా చేయడానికి అంగీకరించడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనడానికి ఉదాహరణగా నిలిచింది. ఇకపై చైనా దాదాపు 30 శాతం ఎరువులను భారతదేశానికి సరఫరా చేయనుంది. అలాగే అరుదైన భూ ఖనిజాలను పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి టన్నెల్ బోరింగ్ యంత్రాలను సరఫరా చేయనుంది. జైశంకర్-వాంగ్ సమావేశంలో సరిహద్దులకు సంబంధించిన చర్చలేవీ జరగలేదు. దీనిపై ఎన్ఎస్ఏ అజిత్ దోవల్ చర్చించనున్నారని సమాచారం. వీరి భేటీ ప్రధానంగా 3488 కి.మీ వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ)పై ఐలాగా తీవ్రతను తగ్గించడంపై దృష్టి పెట్టనుంది. లడఖ్‌లో సరిహద్దు ఘర్షణ,పెట్రోలింగ్ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. భారత్- చైనా సైన్య బలగాలు ఇప్పటికీ సరిహద్దుల్లో మోహరించి ఉన్నాయి.

# వినాయక చవితి ఉత్సవాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు





## రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఆగస్టు19(సూర్యరేఖ)** వినాయక చవితి ఉత్సవాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పత్తికుంటను ఆయన సందర్శించారు.ఈ మేరకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా,భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. వినాయక చతుర్థి పురస్కరించుకొని నిమ్మజన శోభాయాత్రగా మహానగరం నుండి రాజేంద్రనగర్ పత్తికుంటకు భారీగా వినాయకులను నిమ్మజనం కోసం తరలించడం జరుగుతుందని అన్నారు.భక్తుల ఆదరణ దృష్టిలో పెట్టుకొని సకల సదుపాయాలు లైట్స్,పరిశుభ్రత మంచినీరు,వాహన నిలుపుదల పార్కింగ్ రహదారి మరమ్మతులు,చెరువు పరిశుభ్రత చేయుటకు పనులు ప్రారంభించాలని అన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కన్నుల పండుగగా జరుపుటకు సంబంధిత అధికారులు ఎమ్మెల్యే పర్యవేక్షించి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ విభాగం అధికారులు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ నరేందర్ రెడ్డి,ఈఈ.నరేందర్ గౌడ్ పోలీస్ విభాగం అధికారులు ఏసిపి శ్రీనివాస్ బాలాజీ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో రెడ్డి,శానిటేషన్ హెల్త్, వాటర్ వర్క్స్ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

**నిమ్మజ్జన కమిటీ ఆధ్వర్యంలో...**

నిమ్మజ్జన ప్రక్రియ ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించడం జరిగేలా చూడాలని నిమ్మజ్జన కమిటీ ఆధ్వర్యంలో విహాయవంతం చేయుటకు నాయకులు సహకరించాలని నిమ్మజ్జన కమిటీ నాయకులు వై. శ్రీధర్,మల్లారెడ్డి,బొక్క బాల్ రెడ్డి,లు తెలిపారు.చెరువును సందర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేష్,రగడంపల్లి శ్రవణ్ కుమార్ బొక్క ప్రభాకర్ రెడ్డి,ధనుంజయ అనుముల జాన్ పాల్,టి.ప్రేమ్ గౌడ్,మంగళరం శ్రీనివాస్,సాయి మల్లిక్ చిన్న,తదితరులు ఉన్నారు.

# భూగర్భ విద్యుత్ లైన్లు ఎప్పుడో?

**నగరంలో ప్రతిపాదనలకే పరిమితమైన వైనం..**

**రూ.15 వేల కోట్లు అవసరం ఉన్నట్లు అంచనా**

**నిధుల లేమితో వెనుకడుగు.. ఇప్పటికీ ప్రారంభం కాని పనులు**

**తరచూ తెగిపడుతున్న ఓవర్‌హెడ్ లైన్లు..**

**మృత్యువాతపడుతున్న సిటిజన్లు**





**హైదరాబాద్:** హైదరాబాద్ మహా నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ప్రధాన రహదారులు, వీధుల్లో వేలాడుతున్న ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లను తొలగించి, వాటి స్థానంలో భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ నిర్ణయించింది. ఆ మేరకు సెక్షన్ల వారీగా ఫీడర్ల వివరాలను సేకరించింది. ఒక్కో సెక్షన్‌కు రూ.వంద కోట్ల చొప్పున గ్రేటర్ వ్యాప్తంగా ఇందుకు రూ.15 వేల కోట్లకుపైగా అవసరం ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసింది. మెట్రోజోన్ పరిధిలోని హైదరాబాద్ సెంట్రల్, బంజారాహిల్స్, సికింద్రాబాద్ సర్కిళ్లలో డిస్ట్రిబ్యూషన్ లైన్లు మినహా 33/11 కేవీ లైన్ల పనులు దాదాపు పూర్తి అయ్యాయి. ఇక మేడ్చల్ (హబ్సిగూడ, మేడ్చల్ సర్కిల్), రంగారెడ్డి (సైబర్‌సిటీ, రాజేంద్రనగర్, సరూర్‌నగర్) జోన్ల పరిధిలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఇప్పటికీ ఓహెచ్ (ఓవర్ హెడ్ లైన్లే) కన్పిస్తున్నాయి. ఈదురు గాలులతో కూడిన వర్షానికి తరచూ తెగిపడుతూ..అటుగా వచ్చి వెళ్లేవారిపై పడి అమాయక ప్రజల మృత్యువాతకు కారణమవుతున్నాయి. ప్రమాదాలను నియంత్రించడంతో పాటు వేలాడే కరెంట్ తీగలు కన్పించని నగరంగా తీర్చిదిద్దాలని భావించి..ఆ మేరకు నగరమంతా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇటీవలే ఉపముఖ్య మంత్రి భట్టి నేతృత్వంలోని ఇంజనీర్ల బృందం బెంగళూరులో పర్యటించి, ఆ మేరకు భూగర్భ విద్యుత్ కేబుల్ పనులను పరిశీలించింది. సెక్షన్ల వారీగా ప్రతి పాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడంతో ప్రాజెక్ట్ విభాగం సమగ్ర నివేదికను సిద్ధం చేసింది.

**ప్రతిపాదన దశలోనే ఆ పనులు..**

గ్రేటర్‌లో ప్రస్తుతం 63 లక్షలకుపైగా విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో 52 లక్షలకుపైగా గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం రోజు గరిష్ట విద్యుత్ డిమాండ్ 65 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. పాతబస్తీ సహా ప్రధాన బస్తీల్లో ఇప్పటికీ నిజాం కాలం నాటి ఓవర్‌హెడ్ లైన్లు, ఇనుప స్తంభాలే దర్శనమిస్తున్నాయి. ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ లైన్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. చిన్నపాటి ఈదురుగాలితో కూడిన వర్షానికే తెగిపడుతున్నాయి. విద్యుత్ అంతరాయాలకే కాకుండా అనేక మంది మృత్యువాతకు కారణమవుతున్నాయి. లైన్ల కింద అనేక చోట్ల భారీ భవంతులు వెలిశాయి. ఇంటిపై దుస్తులను ఆరవేసేందుకు వెళ్లిన మహిళలు, పతంగులను ఎగరేసేందుకు వెళ్లిన పిల్లలు ఓవర్ హెడ్ లైన్‌కు ఆనుకుని విద్యుత్ షాక్‌తో మృతి చెందుతున్న విషయం తెలిసిందే. ఓవర్‌హెడ్‌లైన్ల స్థానంలో యూజీ కేబుళ్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చొచ్చని డిస్కం భావించినప్పటికీ..ఇందుకు సంస్థ వద్ద సరిపడు నిధులు లేకపోవడం పనులకు విఘాతంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ఏదైనా స్కీం ప్రకటించి నిధులు కేటాయిస్తే మినహా..ఇప్పట్లో ఈ పనులు మొదలయ్యే పరిస్థితి లేదు.

# రోడ్డెక్కుతున్న రైతులు

-మొదటిపేజీ తరువాయి

మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని తెలిపారు.మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నులయూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలన్నారుజియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం కూడా ఒక కారణమని చెబుతున్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని ప్రభుత్వం చెబుతున్నది.రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారు. వ్యవసాయం కోసం కేటాయించిన యూరియాను పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారం ఉంది. వీటిని కట్టడి చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలకు పూనుకుంది. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్లు ప్రతిరోజు పర్యవేక్షించా లని ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని, మండలాల వారీగా సాగుకు అనుగుణంగా ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని కూడా తెలిపారుప్రైవేట్



ఎరువుల డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్‌గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా అని కూడా పరిశీలిం చాలన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలనికూడా తెలిపారు.ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

## రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి

-మొదటిపేజీ తరువాయి

పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**కేసీఆర్ నాకు అపాయింట్‌మెంట్ ఇస్తారో లేదో..**

**సీఎం రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్**

బీసీ రిజర్వేషన్ బిల్లుపై సుప్రీంకోర్టు తీర్పుకోసం ఎదురు చూస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 90రోజుల్లో రాష్ట్రపతి బీసీ రిజర్వేషన్ బిల్లు పూర్తిచేయాలని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఇంకా ఆలస్యమైతే పార్టీ పరంగా ఇద్దామని అందరినీ కోరి ఎన్నికలకు వెళ్లడమే తమ ముందున్న ప్రత్యామ్నాయమని వెల్లడించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నెల 23వ తేదీన జరిగే పీఏసీలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతికి మద్దతు కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలుస్తారా అని మీడియా ప్రతినిధులు రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. అధిష్టానం ఏం ఆదేశిస్తే అదే చేస్తానని తెలిపారు. కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇస్తారో లేదో.. ఆయనకు తన మొఖం చూడటం ఇష్టం ఉందో లేదోనని సరదాగా వ్యాఖ్యానించారు సీఎం రేవంత్‌రెడ్డి. కేసీఆర్ ఆస్పత్రిలో ఉంటే తానే వెళ్లి పరామర్శించానని గుర్తుచేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఎంపిక చేసిందని చెప్పుకొచ్చారు. తన నిర్ణయం ఏం లేదని.. ఇండియా కూటమి నిర్ణయమని స్పష్టం చేశారు. తాను రెగ్యులర్‌గా ఆయనను కలుస్తానని తెలిపారు. తాను జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌కు వెళ్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం.

**వికారాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు అన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని ప్రశ్నించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు ఇప్పటికే బీసీ–బీ, బీసీ–ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలి. రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు "కేంద్రం యూరియా ఇవ్వడం లేదు" అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదు. ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యం.బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును "అనంతగిరి జిల్లా"గా మారుస్తాం.అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి.అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి.తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ? రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయి. బీఆర్ఎస్ పార్టీ "దళితబంధు, రైతుబంధు" అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసింది. అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారు.కాంగ్రెస్ పార్టీ "రైతుభరోసా" కింద ప్రతి రైతుకి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6,000 మాత్రమే ఇచ్చారు. ఇది రైతులను మోసం చేయడమే.కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ పూర్తిగా విఫలమైంది.వికారాబాద్ జిల్లాకు 14,000 ఇళు మంజూరు అయినా, పనులు మొదలైనవి కేవలం 73 మాత్రమేనని సమాచారం.ఇళ్లు నిజమైన అర్హులైన పేదలకు ఇవ్వకుండా, కాంగ్రెస్ కార్యకర్తలకే కేటాయించడం సరికాదు. అర్హులైన బీదలకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయం.విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు ? అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారు.రిటైర్డ్ ఎంప్లాయిస్ కు సక్రమంగా పెన్షన్ ఇవ్వడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.కేంద్ర ప్రభుత్వం జన్‌ధన్ యోజన, ముద్ర లోన్లు, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.12 లక్షల కోట్లను కేటాయించింది.కాబట్టి తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరం.ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని పిలుపునిచ్చారు.

## అందుబాటులోకి సిద్దిపేట రైల్వే స్టేషన్

**మెదక్ :** సిద్దిపేట జిల్లాలోనే కొమురవెల్లి మల్లన్న క్షేత్రం ఎంత ప్రసిద్ధి చెందిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక్కడ ప్రతీ సంవత్సరం పెద్ద ఎత్తున జాతరను నిర్వహిస్తారు. అది కూడా మూడు నెలల పాటు ఉంటుంది. ఈ సంవత్సరం సంక్రాంతి సమయంలో మొదలై ఉగాది వరకు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే అక్కడకు వెళ్లాలంటే ప్రస్తుతం బస్సు కనెక్టివిటీ మాత్రమే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఉన్నా.. నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఇక్కడ హాల్ట్ ఏర్పాటు చేయలేదు.సిద్దిపేట జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వెళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం ఓ శుభవార్త అందించింది. ప్రతి ఏటా మూడు నెలల పాటు జరిగే కొమురవెల్లి జాతరకు వేలాదిమంది భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారు. ఇప్పటివరకు ప్రధానంగా బస్సు రవాణాపై ఆధారపడిన భక్తులకు ఇకపై రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సోమవారం తన ఎక్స్ ఖాతాలో వివరాలు పంచుకున్నారు.కొమురవెల్లిలో నిర్మాణంలో ఉన్న కొత్త రైల్వే హాల్ట్ స్టేషన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ స్టేషన్‌లో రైళ్లు త్వరలో ఆగుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు 95 శాతం పూర్తయ్యాయని.. కేవలం ఐదు శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్లాట్‌ఫాం షెల్టర్, హై లెవల్ ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం స్టేషన్ భవనం ఆర్కిటెక్చరల్ పనులు జరుగుతున్నాయి. ఈ రైల్వే హాల్ట్ స్టేషన్ అందుబాటులోకి వస్తే, హైదరాబాద్ సహా పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత సులభమవుతుంది.కొమురవెల్లి రైల్వే ప్రాజెక్ట్, భక్తులకు సులభమైన రవాణా మార్గాన్ని కల్పించడమే కాకుండా.. స్థానిక రవాణా వ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్టు.. ముఖ్య ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని చాటి చెబుతుందని కిషన్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. దేశంలోని మతపరమైన ప్రదేశాలను రైలు మార్గాలతో అనుసంధానించడం ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం. త్వరలోనే ఈ హాల్ట్ స్టేషన్ అందుబాటులోకి వచ్చి.. భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనుది.ఇదిలా ఉండగా.. కొమురవెల్లి వద్ద కొత్త హాల్ట్ స్టేషన్ నిర్మాణానికి గతేడాది రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి మంజూరు చేసింది. ఇది మనోహరాబాద్–కొత్తపల్లి మార్గంలో.. లక్డారం, దుద్దెడ స్టేషన్ల మధ్య ఉంది. కేంద్రప్రభుత్వం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ అప్పుడు కిషన్ రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. 'ఈ రైల్వే స్టేషన్ కొమురవెల్లి మల్లన్న భక్తులకు ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిన బహుమతి.. ఇది ప్రతి సంవత్సరం జాతరను సందర్శించే లక్షలాది మంది భక్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది' అని ఆయన అన్నారు.

# చరిత్రకు సజీవ సాక్ష్యం ఛాయాచిత్రం..

ఒక్క ఫొటోలో ఎన్నో మధుర జ్ఞాపకాలు..
ఉద్వేగాన్ని,ఉత్సాహాన్ని,ఆవేశాన్ని,ఆలోచనను పలికించేది..
మొత్తం ఇతివృత్తాన్ని ఆవిష్కరించేదే ఫొటో..
గత స్మృతులను వర్తమానానికి తెలియజెప్పే సాధనం..
ఉద్యమాలకు ఊపిరి పోసేది..ఆధ్యాత్మిక భావాలను పలికించేది
మధుర స్మృతులను నెమరేసుకునేదే చిత్రం..
ఒక్కఫొటో ఎన్నో హావభావాలకు నిదర్శనం..
కరిగిపోయే కాలానికి చెరిగిపోని ఛాయాచిత్రం..








ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్నట్టు.. ఒక్క ఫొటో ఏళ్ల సజీవ చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తుందనడంలో సందేహమే లేదు..ఒక చిత్రం ఎన్నో హావ భావాలను పలికిస్తూ గత స్మృతులను వర్తమానానికి తెలియజెప్పే సాధనంగా నిత్యనూతనంగా విరాజిల్లేది ఫొటో..మధుర జ్ఞాపకాలను పదికాలాల పాటు పదిలంగా ఉంచేది ఫొటో అంటే అతిశయోక్తి కాదు..గంట పాటు చదివే సమాచారాన్ని,కేవలం ఒకే ఒక్క ఫొటో..క్షణాల్లో విశదీకరిస్తున్నదని పలువురు తమ అభిప్రాయాలను సైతం వ్యక్తం చేసారు. ఉద్యమమయినా, ఆధ్యాత్మికమైనా ఆపదైనా సంపదైనా,యుద్ధమైనా, శాంతి అయినా ఒక్క క్లిక్ తోనే ఒడిసిపట్టి చరిత్ర పుటల్లోకి చేరవేసే సాధనం ఒక్క ఫొటోగ్రాఫర్ మాత్రమే అని చెప్పాలి..ప్రపంచ పాటోగపీ దినోత్సవం సందరంగా "సూర్యరేఖ" పత్యేక కథనం..

**రామాయంపేట,ఆగస్టు19 (సూర్యరేఖ)**

రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటి కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు బన్సీ నాయక్ మాట్లాడుతూ...

ఫోటోగ్రాఫర్లు ఎంతో నైపుణ్యంతో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నప్పటికీ ప్రోత్సాహకాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.సెల్ ఫోన్ల ప్రాచుర్యం కారణంగా వృత్తి క్షీణిస్తోందని లక్షల రూపాయలు పెట్టి కొత్త టెక్నాలజీ కెమెరాలు కొనుగోలు చేసే స్తోమత లేక ఫోటోగ్రాఫర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక వేదికను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు రొయ్యల హరి ప్రసాద్ సంతోష్ రెడ్డి, రామకృష్ణ,నాని రాజ్ కుమార్,బన్సీ నాయక్,సర్దార్ నాయక్ స్వామి బాబు,రాజ్ కుమార్,సాయిరాం, సాయిరాంగౌడ్ శ్రీకాంత్ చింటూ,తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఆగస్టు19(సూర్యరేఖ)** ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మైలార్ దేవ్ పల్లి డివిజన్? అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలోని మల్లన్న దేవాలయాల పరిసర ప్రాంతాల్లో నూతన్ భూగర్భ డ్రైనేజ్ పైపులైన్ వ్యవస్థ పనులు,నూతన సీసీ రోడ్లలను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిహెచ్ఎంసి,జలమండలి అధికారులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించడం జరిగింది.అదే విధంగా బస్తీలలో వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్క్,వీలు అయిన తొందరగా మరమత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.వీలైనంత త్వరగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ,సీసీ రోడ్ల పనులకు నూతన ప్రణాళికలు వేసి పనులు త్వరగా ప్రారంభం అయ్యేవిధంగా చూడాలని అధికారులకు తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారిగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేక ప్రణాళిక, కార్యాచరణతో ముందుకు వెళ్తున్నమన్నారు. డ్రైనేజీ, రహదారుల సమస్యలు యువకులకు ఉపాధి కల్పన తన ముందున్న కర్తవ్యమని ఆయన వెల్లడించారు. సమస్యలను పరిష్కరించి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారని కార్పొరేటర్ బస్తీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రసాద్,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ వినయ్,సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్ అడికే మారయ్య సాయిరెడ్డి,అడికే పద్మనాభం రఘునాథ్ మన్మోహన్ రెడ్డి జే.ప్రవీణ్ కుమార్ సురేష్,శ్రీకాంత్ రెడ్డి,అడికే శివ కిట్టు,హరి చంద్ర రాజుభాయ్,శంకర్ రెడ్డి,అడికే మల్లేష్ ఎం.అశోక్ ప్రభాకర్ స్థానికులు జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూలిన ఇండ్లను పరిశీలించిన ఎమ్మార్వో,ఎంపీడీవో



**కొల్చారం,ఆగస్టు19(సూర్య రేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కూలిపోయిన ఇండ్లను కొల్చారం తహశీల్దార్ శ్రీనివాస్ చారి,ఎంపీడీవో ఉస్మానియా బేగం మంగళవారం రాంపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ చారి మాట్లాడుతూ..వర్షాకాలం ఉన్నందున కూలిపోయిన ఇండ్లలో ఉండకూడదని సురక్షిత ప్రాంతాల్లో,జాగ్రత్తగా ఉండాలని రాంపూర్ గ్రామ ప్రజలకు తెలిపారు.కూలిపోయిన ఇండ్లకు ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందేలా చూస్తామని,కూలిపోయిన ఇండ్లకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని కొల్చారం తహశీల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు.

## ఉద్యాన ప్రాసెసింగ్,మార్కెటింగ్ సౌకర్యాల బలోపేతానికి చర్యలు..

**తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ములుగు,ఆగస్టు19(సూర్యరేఖ)** రాష్ట్ర రైతాంగానికి దన్నుగా ఉండేలా వ్యవసాయ, ఉద్యాన మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.సిద్దిపేట జిల్లా ములుగులో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డితో కలిసి మంగళవారం శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో సెంట్రల్ డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి ఐ.ఎ.ఎస్.వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ ఎం.రఘునందన్ రావు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ బోర్డు సభ్యురాలు భవానీ రెడ్డి,వర్సిటీ ఉపకులపతి డాక్టర్ డి.రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విద్యార్థులు,శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. ఉద్యాన పంటలకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి అపారమైన సామర్థ్యం ఉందని అన్నారు.ఉద్యాన ఉత్పత్తులలో స్వయం సమృద్ధిని సాధించడానికి విశ్వవిద్యాలయం అధునాతన పరిశోధనలపై దృష్టి పెట్టాలని,తద్వారా ఇతర రాష్ట్రాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆయన చెప్పారు.రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి,ఉద్యాన ఆధారిత వ్యాపారాత్మక ధోరణి పెంపొందించడానికి ఉద్యాన ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.రైతుల పొలాలను క్రమం తప్పకుండా సందర్శించడం నైపుణ్యాల పెంపొందింపుపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు తరగతి గదుల నాలుగు గోడలకే పరిమితం కాకూడదని బలమైన విషయ పరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉద్యాన సాంకేతిక పద్ధతుల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఉద్యాన గ్రాడ్యుయేట్లకు విభిన్న పరిశ్రమలలో విస్తృత కెరీర్ అవకాశాలు ఉన్నాయని మంత్రి నొక్కి చెప్పారు.వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి.రాజిరెడ్డి అతిథులను స్వాగతించారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి, ఐ.ఎ.ఎస్. మాట్లాడుతూ...విద్యార్థుల పరిశోధనా పనులను రైతుల రంగాలలో ఆచరణాత్మకంగా అమలు చేయాలని రైతులను ఒప్పించి వారికి ప్రయోజనం చేకూర్చాలని నొక్కిచెప్పారు. వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ (ఎపిసి)ఎం. రఘునందన్ రావు మాట్లాడుతూ...విభిన్న నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ప్రాముఖ్యతను హైలైట్ హైలెట్ చేయడంతో పాటు,అనేక ప్రైవేట్ వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఇప్పుడు ఉద్యాన రంగంపై దృష్టి సారించినందున విద్యార్థులు విస్తృత అవకాశాలను అన్వేషించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థులు ఎక్కువ క్షేత్రస్థాయి అనుభవాన్ని పొందాలని, రైతులతో చురుకుగా సంభాషించాల ని,సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని,అదే సమయంలో రైతుల నుండి ఆచరణాత్మక జ్ఞానాన్ని నేర్చుకోవాలని నొక్కి చెప్పారు.ఉద్యానవన రంగాన్ని బలోపేతం చేయడం భవిష్యత్తుకు చాలా ముఖ్యమైనదని, ఎందుకంటే ఇది రాష్ట్ర,జాతీయ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి అత్యంత ముఖ్యమైన మార్గాలలో ఒకటి అని ఆయన నొక్కి చెప్పారు.కార్యక్రమంలో రిజిస్టర్ భగవాన్, డీన్ డాక్టర్ చీనా,ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ పై వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు అవగాహన





**రాజేంద్రనగర్,ఆగస్టు19(సూర్యరేఖ)** ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ సబ్ ఇన్స్పెక్టర్లు కిషోర్,రాజకుమార్,భాను ప్రకాష్ లు అన్నారు.యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు కిషోర్ రాజకుమార్,భాను ప్రకాష్, లు హాజరై ర్యాగింగ్ పాల్పడటం వల్ల విద్యార్థులపై తీసుకునే చర్యలు వాటి నివారణ కోసం ఉన్న చట్టాలు,వాటికి విధించే శిక్షలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్ కు పాల్పడితే జరిగే పరిణామాలపై వారికి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డాక్టర్ జి.గోవర్ధన్ మాట్లాడుతూ. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ర్యాగింగ్ అన్న పదం వినపడకూడదని విద్యార్థులకు సూచించారు. జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని చెప్పారు. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని స్పష్టం చేశారు.ర్యాగింగ్ కు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు.ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాలలోని వివిధ విభాగాధిపతులు బోధన, బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ఓఐఎస్ఏ తదితరులు హాజరయ్యారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోస్టర్ మేకింగ్,స్లొగన్స్ రైటింగ్ ఎస్సే రైటింగ్ వంటి అంశాలలో పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

# డ్రగ్స్,మత్తు పదార్థాలను సేవించిన,నిలువ ఉంచిన, అమ్మిన,వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు





## మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి

**నారాయణపేట,ఆగస్టు19(సూర్యరేఖ)**మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 18వ తేదీ మక్తల్ నుండి నారాయణపేట రోడ్డు శివారులోని నవోదయ వెంచర్లో ముగ్గురు వ్యక్తులు మాదకద్రవ్యాలు కలిగి ఉన్నారన్న పక్క సమాచారంతో మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించారు.వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు తమవద్దగంజాయి చూపించి వాటిని అమ్మడానికి ఇక్కడికి వచ్చినామని తెలిపారు.

**వారి వివరాలు..**

అందులో మక్తల్ మండలం,వాకిటి వాడ,కర్ని గ్రామానికి చెందిన కృష్ణయ్యగౌడ్ కుమారుడు భాను ప్రసాద్ గౌడ్ (22),నాగర్ కర్నూల్ జిల్లా,తాడూర్ మండలం,చర్లఇటిక్యాల గ్రామానికి చెందిన నీరిడి సాయిరాం,అదే ప్రాంతానికి చెందిన మంథని సాయికుమార్,ల వారి నుండి150 గ్రాముల గంజాయి రూ.5వేల నగదు,3 సెల్ ఫోన్,లు స్వాధీనం చేసుకొని వారిపై ఎన్డిపిఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.మక్తల్ మండలంలో ఎవరైనా గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలను సేవించిన,నిల్వ ఉంచిన ఎవరికైనా అమ్మిన,అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.దాడి చేసిన వారిలో మక్తల్ పోలీసులు మనోహర్ రెడ్డి,నరేష్,శశిధర్, శ్రీను,ఉన్నారు.

# మధుర స్మృతులను ప్రతిబింబంగా నిలిపేది ఫోటోగ్రాఫీ





**ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు..**

**అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి**

**మందమర్రి,ఆగస్టు19(సూర్యరేఖ)** మధుర స్మృతులను ప్రతిబింబంగా నిలిపేది ఫోటోగ్రాఫీ మాత్రమేనని పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి స్పష్టం చేశారు.మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోదాం పక్కన గల ఫోటో భవన్లో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి,అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టి,వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమ ముఖ్యఅతిథులైన మంచిర్యాల జిల్లా సీనియర్ ఫోటోగ్రాఫర్స్ వైద్య రవి, సోమ బాలాజీ,కల్లాటి రాజు,జయ శంకర్ లను శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ జ్ఞాపికగా మెమెంటో అందజేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులంతా కలిసి ఫోటో భవన్ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి సింగరేణి ఉన్నత పాఠశాల మనో వికాస్ విద్యార్థులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనుకయ్యగౌడ్ కోశాధికారి బద్రి సతీష్ గౌరవ సలహాదారులు నక్క తిరుపతి, ఎంవి సత్యనారాయణ,జాడి ముకుందం,వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్ ఉపాధ్యక్షులు నక్క పవన్,లక్కిరెడ్డి,అనిధర్ రెడ్డి,ఆర్ సుజిత్,తాళ్లపల్లి రమేష్,కార్యదర్శులు పసుల రవి,పగిడి రాజలింగు ప్రచార కార్యదర్శులు,కందుకూరి శ్రీకాంత్ బన్నీ శివ, కార్యనిర్వహ కార్యదర్శి జూపక సది,మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్,విక్టరీ అశోక్,కామెర మహేందర్,సభ్యులు సిహెచ్ రవి మేడి అభిలాష్ ఐ మాక్స్ ప్రసాద్,బుజ్జి హరి భారత్ వరుణ్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ‘బస్తీబాట’..

**పరమేశ్వర్ రెడ్డి చొరవతో “బస్తీబాట”లో వచ్చిన సమస్యలకు పరిష్కారం..**

**నెమలి అనిల్ కుమార్**

**మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ లో ఉన్నతాధికారుల విస్తృత పర్యటన**



**ఉప్పల్,ఆగస్టు19 (సూర్యరేఖ)** ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ అన్నారు.మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లో ఇటీవల నిర్వహించిన “బస్తీబాట “కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా మంగళవారం కాప్రా ఈఈ. నాగేందర్,డిఈ. రూపా,ఏఈ.స్రవంతి,జలమండలి డీజీమ్ సతీష్ , ఏఈ. సిరాజుద్దీన్,లు ఓల్డ్ మల్లాపూర్ విలేజ్ లో పర్యటించి సమస్యలను పర్యవేక్షించారు. సమస్యలను పరిష్కరించే విధంగా వెంటనే పనులను ప్రారంభించాలని ఆదేశించడంతో బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి,సూపర్వైసర్ నరేష్,శివ,కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్,సురేష్ గౌడ్ రఘు,హరి,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు సభ్యత నమోదు కార్యక్రమం..



**నిజాంపేట,ఆగస్టు19(సూర్యరేఖ)**మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం ఎస్టీయు (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) సభ్యత్వ నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ...ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్, నిజాంపేట అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, సంపత్,లు సంఘ బాధ్యులు పరమేశ్వర్,మహేష్, నగేష్ స్వామి జహీర్,లు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్ల ధర్నా..





**ఉప్పల్,ఆగస్టు19 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట మంగళవారం ఆశా వర్కర్లు తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు.దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దవాఖాన ఎదుట ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి మాట్లాడుతూ... ఆశా వర్కర్ల జులై నెల పారితోషికం వెంటనే చెల్లించడంతో పాటు తమకు నెలకు రూ.18 వేల ఫిక్సిడ్ వేతనం అందించాలన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని,అర్హులైన ఆశాలకు ఏఎన్ఎం జీఎన్ఎంగా అవకాశం కల్పించాలని డిమండ్ చేశారు.అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని,ఆశాలకు పని భారం తగ్గించి,రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఉన్నికృష్ణ,ఉప్పల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జే. వెంకన్న,ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావు,సముద్రాల వేణుగోపాల్ చారి,లకు ఘనంగా ఆత్మీయ సత్కారం





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు19(సూర్యరేఖ)** బ్రాహ్మణ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు,వైద్య నిపుణుడు రాజకీయవేత్త సముద్రాల వేణుగోపాల్ చారి,లను పరశురామ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షుడు నవరత్న ఇండోరియ మర్యాదపూర్వకంగా వేదికపైకి స్వాగతం పలికి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంత్,దర్శన్ మహారాజ్ సుధాకర్ శర్మ,దుర్గేష్ అవస్థి అభిషేక్ నిర్మల్ అభిషేక్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఆశలకు పెండింగ్ పారితోషికం వెంటనే విడుదల చేయాలి



**పట్టణ ఆరోగ్య కేంద్రం ముందు ఆశా కార్యకర్తల ధర్నా..**

**నారాయణపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** ఆశా కార్యకర్తలకు జులై నెలపారితో షికం వెంటనే విడుదల చేయాలని,ఆగస్టు నెల వేతనం సమయానికి ఇవ్వాలని ఫిక్స్ వేతనంరూ.18వేలు అమలు చేయాలని కోరుతూ..రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆరోగ్యకేంద్రాల ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది.అందులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో మంగళవారం అర్బన్ హెల్త్ సెంటర్ ముందు ధర్నా చేసి,మెడికల్ అధికారి డాక్టర్ నరసింహారావుకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ...ఆశ వర్కర్లకు ప్రతినెల రెగ్యులర్ గా పారితోషికం అందజేయాలని,ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2023 సెప్టెంబర్ అక్టోబ ర్ నెలలో 15 రోజుల పాటు, సమ్మె సందర్భంగా వైద్య అధికారులు,ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటి వరకు నెరవేర్చలేదని విమర్శించారు.ఆశా కార్యకర్తలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్,అంత్యక్రియల ఖర్చు రూ.50 వేలు ఇస్తామన్న హామీ,నేటి వరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు రూ.18వేలు ఇస్తామన్న హామిని రెండు సంవత్సరాలు గడుస్తున్న ఈరోజు వరకు అమలుచేయలేదని అన్నారు.ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ఇచ్చిన హామీలనువెంటనే అమలుచేయాలని కోరుతూ దశలవారీగా ఆందోళన పూనుకోవడం జరిగిందని తెలిపారు. ఆగస్టు 25న అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు ధర్న జరుగుతుందని అప్పటి ప్రభుత్వం స్పందించని పక్షంలో సెప్టెంబర్ 1న,చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.ఈ ధర్నాలో ఉమాదే వి,నిర్మల, హైమావతి రాధిక,లక్ష్మి, భాగ్య లలిత, శివమ్మ డి.భాగ్య సునీత రాధిక కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన అగ్రికల్చర్, వెటర్నరీ,ఉద్యాన యూజీ కోర్సుల మొదటి విడత కౌన్సిలింగ్



**రాజేంద్రనగర్,ఆగస్టు19(సూర్యరేఖ)** 2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం,పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ యూజీ కోర్సులలో ప్రవేశాలకు మొదటి దశ కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న ఈ కౌన్సిలింగ్ కు వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. తెలంగాణ ఈఏపీసెట్-2025లో 221 ర్యాంకు సాధించిన పిడిశెట్టి వర్ణితకు రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాలలో బివిఎస్సిలో ప్రవేశం కల్పిస్తూ వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్రతో కలిసి ఆయన ధ్రువపత్రాన్ని అందజేశారు. 262వ ర్యాంకు పొందిన రిగ్వేద్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశం పొందాడు.అలాగే 273 ర్యాంకర్ సత్యనారాయణ రెడ్డి,276 ర్యాంకర్ మధుమిత,316 ర్యాంకర్ ఆర్.మధుమిత,362 ర్యాంకు పొందిన ఎస్.హరిచందన వరుసగా రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాల మరియు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలల్లో ప్రవేశం పొందారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ తాము ఈ మూడు విశ్వవిద్యాలయాల్లోని కోర్సుల్లో చివరి సీటు నిండే వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు.వ్యవసాయ అనుబంధ కోర్సులలో ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందని చెప్పారు.గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు కళాశాలలోనే చేరి మీ డిగ్రీలకు విలువను జోడించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మాత్రమే ఐసిఎఆర్ గుర్తింపు ఉందని తెలిపారు.వ్యవసాయ,అనుబంధ కోర్సులలకు ఉన్న ఉపాధి, ఉన్నత విద్యా అవకాశాల గురించి వివరించారు.ఈ నెల 23 వరకు మొదటి విడత కౌన్సెలింగ్ కొనసాగుతుంది.ఈ సమావేశంలో వ్యవసాయ,ఉద్యాన,వెటర్నరీ విశ్వవిద్యాలయాల అధికారులు డాక్టర్ ఈశ్వరి డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ రమణారావు,డాక్టర్ శ్రీనివాసన్,డాక్టర్ శరత్ చంద్ర డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ జయలక్ష్మి తో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

## పిఆర్టియుటిఎస్ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ..




**నిజాంపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ హైదరాబాద్ లో నిర్వహించే ధర్నా పిఆర్టియుటిఎస్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాశాఖ మాజీ అధ్యక్షులు శ్రీసబ్బని శ్రీనివాస్,మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దేవేందర్ వెంకటేష్ రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు రమేష్ బాబు,మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసచారి,ఇన్చార్జి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ ఉపాధ్యాయులు రమేష్,దేవేందర్ వెంకటస్వామి శ్రీశైలం,వందన, శ్రీనివాస్,రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్..





**నారాయణపేట,ఆగస్టు19 (సూర్యరేఖ)** దామరగిద్ద మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.కేంద్రంలో ఏఏ ఎరువులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు.రోజూ వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్ లో తప్పని సరిగ రాయాలని దుకాణ యజమానికి సూచించారు.గోదాంలో నిల్వ ఉంచిన 336 యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు.పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు.జిల్లాలో యూరియా కొరత లేదని,అవసరమైనంత యూరియ అందుబాటులో ఉందని,రైతులు ఆందోళన చెంద వద్దని కలెక్టర్ తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ ను ఆమె ఆదేశించారు.

## అశోక్ నగర్ డేనేజీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తా..

**మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**





**ఉప్పల్,ఆగస్టు 19 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో తీవ్రమైన డ్రైనేజ్ పొంగి పొర్లుతుండడంతో స్థానిక ప్రజలు అన్నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ అవుట్లెట్ సమస్య పరిష్కారం కోసం సమస్య కోసం స్థానిక వాటర్ బోర్డు ఏఈ.వేణుగోపాల్ తో కలిసి మంగళవారం అశోక్ నగర్ ప్రాంతాన్ని కప్పర సాయికిరణ్ గౌడ్ సందర్శించి సమస్య పరిష్కారం కోసం అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అశోక్ నగర్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు కప్పర సాయికిరణ్ గౌడ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, శేఖర్,సంపత్ శ్రీకాంత్,చంద్రయ్య రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం







**బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు మేలు..**
**బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్**

**నిజాంపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** రైతులకు సకాలంలో యూరియా అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన నిజాంపేటలో మాట్లాడుతూ....రైతులకు యూరియా అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిజాంపేట మండలానికి వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా అందించినప్పటికీ మిగతా గ్రామాలలోని సొసైటీలకు యూరియా రాకపోవడంతో సొసైటీ వద్ద రైతులు బారులు తీరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో యూరియాను అందించారని. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించకపోవడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాటి రోజులు తెస్తారో అనే దానికి ఇది ఒక నిదర్శనం అని తెలిపారు. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బుద్ధి తెచ్చుకొని రైతులకు సకాలంలో యూరియాను అందించాలని,రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఏవసం బాగుపడినట్లు చరిత్ర లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,పెద్ద పైడి మోహన్ రెడ్డి,ఉన్నారు.

# నిజాంపేట మండలంలో పొంగిపొరులుతున్న కుంటలు చెరువులు






**చల్మెడ వాగును సందర్శించిన అధికారులు..**

**నిజాంపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలోని సోమయ్య సాయ చెరువు,హైదర్ చెరువు కొత్తచెరువు,లు అలుగు పారుతున్నాయి. నిజాంపేట మల్కచెరువు గడిమ్ చెరువు,లు నిండుకుండలా మారాయి. సోమయ్య సాయ చెరువు,లు అలుగు పారడంతో చల్మెడ వాగు ఉధృతంగా ప్రవహించడంతో మంగళవారం చల్మెడ వాగును స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి,ఎస్ఐ రాజేష్,లు సందర్శించి భారీ గేట్ల ఏర్పాటుచేసి నిజాంపేట,చల్మెడ గ్రామాలకు రాకపోకలకు నిలిపివేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ...మండల వ్యాప్తంగా రాత్రి కురిసిన భారీ వర్షాలకు పలు గ్రామాలలో చెరువు కుంటలు నిండి అలుగు పారుతున్నాయని మండల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలా వ్యవస్థలో ఇండ్లలో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కార్యదర్శులు సూచించారు. అత్యవసర సమయంలోనే ఇండ్లలో నుండి బయటకు వెళ్లాలని,ఏదైనా సమాచారం కావాలంటే 100కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోఇన్చార్జ్ ఎంపీవో వెంకట నరసింహారెడ్డి కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ వెంకట్ రెడ్డి,బన్నీ,రంజిత్ గౌడ్ రాజిరెడ్డి బాగులుగౌడ్ ఉన్నారు.

# ఏరియాలో బహుళ శాఖల కమిటీ సమీక్షా సమావేశాలు







**మందమర్రి,ఆగస్టు19(సూర్యరేఖ)** సింగరేణి సంస్థ స్థితిగతులను కార్మికులకు తెలియజేసేందుకు మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బందికి,కెకె5 గని రెండోవ షిఫ్ట్ ఉద్యోగులతో బహుళ శాఖల (మల్టీ డిపార్ట్ మెంటల్) కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులు కార్మికులకు అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థ సి ఎండీ ఎన్ బలరాం ఆదేశానుసారం మంగళవారం ఏరియాలోని జిఎం ఛాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియ ఇంచార్జ్ జనరల్ మేనేజర్,కమిటీ చైర్మన్ ఆర్.విజయ ప్రసాద్,డీజీఎం (ఎఫ్ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కే.ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్.ఈ, (ఐ ఈ) కె కిరణ్ కుమార్,లు పాల్గొని మందమర్రి ఏరియా జిఎం కార్యాలయ సిబ్బందికి,కేకే 5 రెండవ షిఫ్ట్,ల ఉద్యోగస్తులందరికీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, ఉపరితల గని,భూగర్భ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ, ఆర్థిక విషయాలను విపులంగా చర్చించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు,కంపెనీ ముందున్న సవాళ్లను లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఏరియ ఇంచార్జ్ జనరల్ మేనేజర్,కమిటీ చైర్మన్ ఆర్ విజయ ప్రసాద్,లు మాట్లాడుతూ...ఉద్యోగస్తులు సింగరేణి సంస్థ సూచించిన సలహాలు సూచనలు పాటించడం ద్వారా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని,అందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని,తమ పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్యసాధన సులువు అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిని పెంపొందించడానికి ఉత్తమ సూచన చేసిన ఉద్యోగులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజీఎం (ఎఫ్ ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కే.ప్రసాద్,ఎస్.ఈ, (ఐఈ)కె.కిరణ్ కుమార్,గ్రూపు ఇంజనీర్ రాంప్రసాద్, కేకే 5గని మేనేజర్ శంభునాథ్ పాండే,రక్షణ అధికారి రమేష్,సంక్షేమ అధికారిని రవళి,ఉద్యోగులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ప్లాస్టిక్ గ్లాసులు కవర్లు విక్రయిస్తే చర్యలు తప్పవు..

**బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్**







**బెల్లంపల్లి,ఆగస్టు19(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణములో కమిషనర్ తన్నీర్ రమేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో వ్యాపారస్తులు 125 మైక్రాన్‌ల కంటే తక్కువ మందంతో ఉన్న ప్లాస్టిక్ కవర్లను సంబంధిత నిబంధనల ప్రకారం,వాటి వినియోగం నిషేధితమైనందున,నిబంధనలను ఉల్లంఘించిన 4దుకాణాలపై మొత్తం రూ.15వేలు జరిమానా విధించబడింది. ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ...ఏ వ్యాపారస్థుడు 125 మైక్రాన్‌ల కంటే తక్కువ మందంతో ఉన్న ప్లాస్టిక్ కవర్లను వినియోగించరాదు. ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి తీవ్ర అనర్థాలు కలిగిస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను కచ్చితంగా పాటించి,బెల్లంపల్లి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో సహకరించాలి అని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో కమిషనర్ తో పాటు పర్యావరణ ఇంజనీర్ బి.సంతోష్,ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ జి. సునీల్ మునిసిపల్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు

## బెల్లంపల్లి నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలి..

**ఏసిపి రవికుమార్**



**బెల్లంపల్లి,ఆగస్టు19 (సూర్యరేఖ)** నూతన టెక్నాలజీని అలవర్చుకొని ఫొటోగ్రఫీ వృత్తిలో రాణించాలని ఏసీపి రవికుమార్,1టౌన్ సీఐ శ్రీనివాస రావు,లు తెలిపారు. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లిలో ఫొటో వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఫొటోగ్రాఫర్స్ భారీ ఎత్తున హాజరయ్యారు. వారు మాట్లాడుతూ... మొబైల్ ఫోన్లు అందుబాటులో రావడం వల్ల ఫోటోగ్రాఫర్లకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఫోటోగ్రాఫర్లను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ను బలోపేతం చేయాలి..

## పొన్నం అశోక్ గౌడ్.




**కామారెడ్డి,ఆగస్టు19(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మండల,జిల్లా స్థాయి లీగల్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ విస్తృత సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ తనయుడు టిపిసిసి లీగల్ జైంట్ కన్వీనర్ హైకోర్టు న్యాయవాది పాక సాయిసంతోష్ పాల్గొన్నారు.

# శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు19 (సూర్యరేఖ)** రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగిరెడ్డి ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి కాస్ సందీప్ భాస్కర్,లు పరామర్శించారు. మంగళవారం రామంతాపూర్ శారదానగర్ లోని శ్రీకాంత్ రెడ్డి తండ్రి అంజిరెడ్డిని ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.అన్ని వేళలా నేను సైతం మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## రామంతపూర్ ఘటన బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం,కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి





### రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్.ఎస్ ప్రభాకర్ డిమాండ్..స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న వ్యాపారస్తులు, పార్టీలు,విద్యా సంస్థలు..

**ఉప్పల్,ఆగస్టు19(సూర్యరేఖ)** రామంతపూర్ ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ. 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ బంద్ కు పిలుపునివ్వడంతో మంగళవారం స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు మూసివేసి బంద్ పాటించారు. రామంతపూర్ ప్రధాన రహదారిపై రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,బీఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ...గత పది రోజులుగా ఏవార్త పత్రికల్లో చూసినా ముఖ్యమంత్రి సమీక్షా నిర్వహించారని,జిల్లా ఇంచార్జ్ మంత్రులు పరిశీలిస్తున్నారని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని ప్రకటనలు ఇస్తున్నారు.కానీ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపితే ఏం జరుగుతుంది అనే దానికి నిదర్శనం ఆదివారం రాత్రి రామంతాపూర్ లో ఆరుగురు మృతి చెందిన సంఘటన ఈ ప్రభుత్వం నామ్ కే వాస్తే నా,కాంకే వాస్తే నా అని మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు.విద్యుత్ ఘాతానికి రామంతపూర్ లో ఆరుగురు మృతిచెందిన సంఘటనకు నిరసనగా రామంతపూర్ బందుకు పిలుపునివ్వడం జరిగిందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి పనిచేస్తున్నాడా లేదా అనే దానికి నిదర్శనం రామంతపూర్ బంద్ జరగడమేనన్నారు.ఈ బందులో రాజకీయ పార్టీలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. చనిపోయిన కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి..కాంకే వాస్తవ ఐదు లక్షలు కేటాయిస్తామంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

# రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి, వైద్య సేవలు అందించాలి






### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం సందర్శించి స్కానింగ్ సెంటర్ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని విభాగాలను ప రిశీలించి వైద్యులతో వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తనకు తెలపాలని కలెక్టర్ వైద్యులను కోరారు.ఈ సందర్భంగా సదరం క్యాంప్కి వచ్చిన వారితో మాట్లాడి సదరం క్యాంప్ సిబ్బంది రాక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు.వర్షం కారణంగ ఆలస్యం అయిందని కలెక్టర్ దృష్టికి వైద్యులు తీసుకొచ్చారు. అలాగే ఆసుపత్రిలో సిబ్బంది వివరాలు,వైద్యుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓపి ఎంత మంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.సిటీ స్కాన్,ఎక్సరే గదులను సందర్శించారు.ఈ సందర్భంగా తనిఖీ సమయంలో డ్యూటీ డాక్టర్ జి.ఆదిత్య వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ ప్రకాష్,డాక్టర్ రాఘవేందర్ ఆర్ఎంఓ ఆసుపత్రి సిబ్బంది వైద్యులు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి..

**వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు**



**బెల్లంపల్లి,ఆగస్టు19 (సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు కోరారు.మండపాల వద్ద భద్రత, బందోబస్తు కోసమే నిర్వాహకులు ఆన్లైన్ విధానంలో వివరాలు నమోదు చేసుకోవాలని చెబుతున్నట్లు చెప్పారు. పోలీసు శాఖ ఆన్లైన్ విధానం ద్వారానే మండపాలకు అనుమతి మంజూరు చేస్తుందన్నారు. ఆన్లైన్ లింకును క్లిక్ చేసి అందులో దరఖాస్తుదారులు వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రాంతం పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు,ఫోన్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే సమయం అందుకు వాడే వాహనం వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వాడాలన్నారు.శోభాయాత్ర సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేను వాడవద్దని కోరారు.గణేష్ మండపాల్లో 24 గంటలు ఇద్దరు వాలంటీర్ సభ్యులు అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులు చూడాలన్నారు. మండపాల వద్ద అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా రెండు బకెట్ల నీళ్లు,రెండు ఇసుక బస్తాలు, యాంటీ ఫైర్ ఎక్విప్మెంట్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం పేకాటఆడడం అసభ్యకరమైన నృత్యాలు చేయడం అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడడం చేయవద్దని కోరారు.తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకొని తనిఖీకి వచ్చే పోలీసు అధికారులకు సహకరించాలన్నారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## మంజీరా నది నీటి ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు

**భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి..**



**కొల్చారం/ పాపన్నపేట్ ఆగస్టు19 (సూర్యరేఖ)** మంజీరానది ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పి డి.వి.శ్రీనివాసరావు మంగళవారం ఘనాపూర్ అనకట్ట ప్రాంతాన్ని సందర్శించారు.అదేవిధంగా వనదుర్గమాత ఆలయముందు ప్రవహిస్తున్న



మంజీరా నీటి ఉద్రుతిని పరశీలించారు.ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం,ప్రవాహం వేగం,సేఫ్టీ బారికేడ్ల రక్షణ చర్యలను పరిశీలించారు భారీ వర్షాల వల్ల మరియు సింగూర్ గేట్లు ఎత్తడం వలన నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట మంజీరా యొక్క నీటి ప్రవాహం ఉద్రుతంగా ఉంటుంది కావున,నది యొక్క ప్రవాహాన్ని చూడడానికి,నదిలో దిగడంగాని నది వద్ద సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.కావున నది వద్దకు వెళ్ళకూడదు. అని ప్రజలను హేచారించాలని అక్కడ ఉన్న సిబ్బందితో తెలిపారు.ప్రజలు నీటి ఉధృతిని అంచనా వేయకుండా స్నానాలు చేయడా నికి చేపలు పట్టడానికి నదిలోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. అదేవిధంగా పేరూరు ఎల్లాపూర్ బ్రిడ్జ్,ను కూడా జిల్లా ఎస్పీ పరిశీలిచారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ప్రాధాన్యత రంగాలకు అధికమొత్తంలో రుణాలు మంజూరు చేయాలి






**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్..**

**నారాయణపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** ప్రాధాన్యత రంగాలైనఅగ్రికల్చర్,ఎం ఎస్ ఎం ఈ,అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చ ర్,ఎన్ ఆర్ ఎల్ ఎం,పీ ఎం ఈ జీ పి పథకాల కింద త్వరితగతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డీసీసీ సమా వేశం జరిగింది.ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ. బ్యాంకర్లు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్ వార్షిక ప్రణాళిక 2025-26 జూన్ 25తో ముగిసిన తొలి ఆర్థిక త్రైమాసికం సంవత్సరానికి రూ.4204.49కోట్ల బడ్జెట్కి గాను 809.25 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఇది వార్షిక ప్రణాళికలో 19.25 శాతం, ఎంఎ స్ఎం ఈ సెగ్మెంట్కు సంబంధించి రూ. 310.30 కోట్ల బడ్జెట్లో 90.0 3 కోట్ల వ్యవసాయేతర రుణాలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు.ఇది వార్షిక బడ్జెట్లో 29.01శాతమని మొత్తం ప్రాధాన్యత రంగానికి రూ..3833.48 కోట్ల బడ్జెట్ కేటాయించగా రూ.623.96 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని,ఇది వార్షిక బడ్జెట్లో 16.28 శాతంగా నమోదైనట్లు ఆయన వివరించారు. అర్బీఐ ఏజీఎం గోమతి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వపథకా లైన జన్ సురక్ష పీఎంఎస్ బివై -20,పీఎంజెజెబివై -436 ప్రీమియం తో నమోదు చేసుకుని 2 లక్షల ప్రమాద బీమా,2లక్షల వ్యక్తిగత భీమా పొందడం ద్వారా జీవిత భద్రత పొందవచ్చని తెలిపారు. ఇంతవరకు బ్యాంకుల్లో ఖాతా లేనివారు.జీరో ఖాతా తెరుచుకుంటే ఈసదు పాయం పొందవ చ్చని చెప్పారు.అలాగే పీఎంజెడివై ఖాతాలు పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా అందరూ విధిగా ఆర్ఈ కేవైసీ చేసుకోవాలని ఆయన సూచించారు.ఎల్ డి ఎం.విజయ్ కుమార్ సమావేశ ఎజెండాలోని 9 అంశాలను చదివి వినిపించారు.సమావేశంలో స్వయం సహాయక సంఘాలకు,సూక్ష్మతరహా పరిశ్రమలకు148, చిన్న తరహా పరిశ్రమలకు 162.30 మొత్తం గా ఎంఎస్ఎం ఈరంగానికి 310. 30 కోట్లు, ఇతర వ్యవసాయేతర రంగాలకు 52.24 కోట్ల రుణాలు మంజూరుచేయాలని నిర్దేశించారు. మొత్తం ప్రాధాన్యత రంగాలకు రూ.3833.48 కోట్ల వరకు రుణాలుమంజూరు చేయాలని రుణ ప్రణాళికను నిర్దేశించారు.ఈ సమావేశంలో నాబార్డు డీడీఎం షణ్ముఖచారి,ఎస్.బీ.ఐ సీఎం క్రెడిట్ జఫ్ఫా ర్ మొయినుద్దీన్,టిజీబి రీజినల్ మేనేజర్ సత్యనారాయణ,యూబీఐ ఏటీఎం మురళీకృష్ణ,జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్,వివిధ బ్యాంకుల ప్రతినిధులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై విద్యా వెలుగు..






**ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశిష్ట కార్యక్రమం**

**ఉప్పల్,ఆగస్టు19(సూర్యరేఖ)** హైదరాబాద్నేటి వేగంగా మారుతున్న ఆర్థిక ప్రపంచంలో యువతకు ఆర్థిక అక్షరాస్యతను అందించడం అత్యవసరం ఈ దృష్టితో ఉప్పల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విశిష్ట ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆర్థిక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సాగింది.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్గా ధృవీకృత ఎస్ఈబిఐ ఆర్థిక అక్షరాస్యత శిక్షకులు (స్మార్ట్ ట్రైనర్)ప్రముఖ ఆర్థిక శాస్త్ర అధ్యాపకులుఎం. శ్రీనివాస్ రెడ్డి హాజరై,తన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు.ఆయన ప్రసంగంలో వ్యక్తిగత బడ్జెటింగ్ ప్రాథమికాంశాలు పొదుపు ముందస్తు పెట్టుబడి ప్రాముఖ్యత మ్యూచువల్ ఫండ్స్,స్టాక్స్, బీమా వంటి ఆర్థిక సాధనాల అవగాహన,ఆర్థిక మోసాల నివారణ,సెబీ పాత్ర పెట్టుబడిదారుల రక్షణ మార్కెట్ నియంత్రణ" ఆర్థిక ప్రణాళిక అందరికీ అవసరం."అని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా. కె.విజయ్ కుమార్ కార్యక్రమాన్ని అభినందిస్తూ,విద్యార్థుల ఆర్థిక భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.సహ ఆచార్యులు సి.హెచ్. సత్యనారాయణ నిజజీవిత కేస్ స్టడీస్ ద్వారా స్మార్ట్ ఫైనాన్షియల్ అలవాట్లను వివరించారు. భవిష్యత్తులో మరిన్ని జ్ఞాన-ఆధారిత కార్యక్రమాలను నిర్వహించేందుకు తన అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఎల్.అనూష సెబీ విద్యా సామగ్రిని విద్యార్థులకు అందించారు.డిజిటల్ ఫైనాన్షియల్ సాధనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ డా.ఎస్ యమునారాణి ఎన్ఎస్ఎస్ పిఓజె.విశ్వనాథ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడీలు చేస్తున్న భార్యాభర్తల అరెస్ట్..

**కామారెడ్డి,ఆగస్టు19(సూర్యరేఖ)** సులభంగా డబ్బు సంపాదన కోసం దారి దోపిడీలు చేస్తున్న భార్యాభర్తలను అరెస్టు చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర మీడియా సమావేశంలో వెల్లడించారు మీడియా సమావేశంలో ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం...రాజంపేట మండలం బసనపల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి కామారెడ్డి జిల్లా కేంద్రంలో పేరడైస్ హొటల్లో పని ముగించుకొని ఇంటికి వెళుండగా సిఎస్ఐ చర్చి వద్ద ఓమహిళ తన బైకు లిఫ్ట్ అడిగింది.తనను సరంపలే వద్ద దింపాలని కోరింది.బైక్ ఎక్కిన అనంతరం తన భర్తకు ఫోన్ చేసి బైక్ ఎక్కి వస్తున్నానని సమాచారం అందించింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈఎస్ఆర్ గార్డెన్ వద్దకు వెళ్లగానే ఆ మహిళ భర్త మరొక బైక్ పై వచ్చి రాజు బైక్ ను నిలిపివేసి అతనిపై దాడి చేసి అతని వద్ద ఉన్న రూ.2వేలు నగదు అతని ఫోన్ లాక్కొని భార్యాభర్తలు పారిపోయారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి కెమెరాలు ఆధారంగా కామారెడ్డి పట్టణంలో నివాసం ఉంటున్న దామరకుంట చెందిన బైండ్ల భాగ్య ఆమె రెండో భర్త లింగంపేట మండలం మత్తెడికిందిపల్లి గ్రామానికి చెందిన రవికుమార్గా గుర్తించారు. దోపిడీ అనంతరం తప్పించుకొని తిరుగుతున్న వారి ఇరువురిని పక్క సమాచారంతో అరెస్టు చేశారు పోలీసులు విచారణలో డబ్బు సంపాదన కోసమే ఒంటరిగా ఉన్న వాళ్లను లిఫ్ట్ పేరుతో వారి బైక్ పై వెళ్లి డబ్బులు తీసుకుని పారిపోతున్నట్లు ఒప్పుకున్నారు భార్యాభర్తలు అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు వారి నుంచి రూ.600 నగదు బైకు స్వాధీనం తీసుకున్నట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు ఈ మీడియా సమావేశంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఎస్పీ చైతన్య రెడ్డి,పట్టణ సీఐ నరహరి ఉన్నారు.




## సర్వేయర్లదే కీలక పాత్ర..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,ఆగస్టు19(సూర్యరేఖ)** ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సర్వేయర్లదే కీలకపాత్ర అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి భూకొలతలశాఖ అధికారి శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని లైసెన్స్ సర్వేయర్లకు సూచించారు.

## ఎల్.ఓ.సి అందచేసిన ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** నారాయణపేట పట్టణంలోని14 వార్డ్ కుమ్మరివాడ కు చెందిన కుమ్మరి జగదీష్(27)గత కొంత కాలంగా మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు.ఆపరేషన్ తప్పనిసరిచేయాలని డాక్టర్లు తెలపడంతో నిరుపేద కుటుంబానికి చెందిన జగదీశ్ కుటుంబ సభ్యులు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణికరెడ్డి దృష్టికి తీసుకురాగ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపరేషన్ కు అయ్యే ఖర్చు రూ.2 లక్షల యాభై వేలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించా రు.మంగళవారం సివిఅర్ భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణికారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్.వో.సిని అందచేశారు.ఈ కార్యక్రమంలో పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి.సలీం, యువజన కాంగ్రెస్ నాయకుడు బండి అనంద్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం..





**చేగుంట,ఆగస్టు19(సూర్యరేఖ)** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఆర్వోప్లాంట్ ఏర్పాటు చేసి మంగళవారం మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధాకిషన్,మండల ఎంఈఓ నీరజ మరియు అయిత పరంజ్యోతి,లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఫౌండేర్ మరియు మాజీ అధ్యక్షులు చందా నాగరాజు హాజరై మాట్లాడుతూ. చేగుంట పాఠశాలలో ఆరోప్లాంట్ ఏర్పాటు చేయవల సిందిగా అయిత పరంజ్యోతి కోరగా ఇక్కడ ఏర్పాటు చేశామని, పాఠశాల విద్యార్థులకు మంచినీటినీ అందించడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలో 30 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని,ఐదు పాఠశాలల దత్తత తీసుకొని వాటిని అభివృద్ధి చేస్తున్నామని,ఎక్కడ ప్రభుత్వ పాఠశాలల అవసరం ఉన్న వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చేగుంట ఎంఈఓ నీరజ పాఠశాలల్లో టాయిలెట్స్ నిర్మాణం గురించి అడగగా అధ్యక్షులు వంశీ కృష్ణ ఆకారపు పరిగణలోకి తీసుకుంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ వైశ్యయూత్ అసోసియేషన్ అధ్యక్షులు వంశీకృష్ణ ఆకారపు సెక్రటరీ సోమా సాయినాథ్, కోశాధికారి వినీత్ కుమార్ పద్మ,మాజీ అధ్యక్షులు ఉదయ్ కృష్ణ అప్పన్న శ్రీధర్ కల్లూరి,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగులో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా కేసుల పరిష్కరణ





ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు

**నారాయణపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన పోలీస్ అధికారులతో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశింషి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ..సెప్టెంబర్13న శనివారం రోజున జాతీయలోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుతుందని న్యాయమూర్తి జిల్లా అధికారులకు ఈ సందర్భంగా తెలిపారు.ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే, కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు.ప్రజలు సెప్టెంబర్13న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగంచేసుకొని తమ,తమ కేసులను రాజమార్గం ద్వారాపరిష్కారం పొందేలా చూడమని ఈసందర్భంగా పోలీస్ అధికారులకు రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని,కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్నకేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు సద్వి నియోగంచేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు తెలిపారు.ఈ లోక్ అదాలత్ లో మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులుఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు,కొట్టుకున్న కేసులు చీటింగ్ కేసులు,వివాహబంధానికి సంబంధించిన కేసులు చిన్న చిన్న దొంగతనం కేసులు,కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్నకేసు లు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులలో ఈనేషన ల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఆయన పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా లోని మొత్తం14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు.అన్ని కలిపి 6500 కేసులను టార్గెట్ గా అయన నిర్దే శించారు.వాటిని ఈలోక్ అదాలత్లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పెండింగ్ ఉన్న కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు.తదుపరి ఎన్ బిడబ్ల్యూ కేసులు చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జి క్యూట్ చేయమన్నారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ డియల్ ఎస్ ఏ వింధ్యనాయక్ మాట్లాడుతూ..సెప్టెంబర్13న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 80 నుంచి 95 శాతం వరకు రాజి మార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.త్వరగా పెండింగ్లో ఉన్న కేసులని ఈ లోక్ అదాలత్ చర్యలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకు నేలా తగు చర్యలు తీసు కోవాలన్నారు.జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఏజెండాలోని అంశాలను క్రిమినల్ కాంపౌండ్డబు ల్ కేసులు సివిల్ కేసులు,సైబర్ క్రైమ్స్ ఈ.పి.కేసులను,ఎన్ ఐఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు. పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ అదాలత్ లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు బోయ శ్రీనివాసులు,సీనియర్ సివిల్ జడ్జి,సెక్రటరీ డిఎల్ ఎస్ఏ వింధ్య నాయక్, బి.మనోజ్ కుమార్,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను పదును పెట్టి ఫోటోలు తీయడంలో దిట్ట ప్రదీప్.

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్/కొల్చారం,ఆగస్టు19(సూర్యరేఖ)** ఒక ఛాయాచిత్రం వేయి పదాలకు అర్థం చెబుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.జిల్లాలో ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ ను కలెక్టర్ శాలువాతో సన్మానించి మెమొంటో అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

జిల్లాలో ఉన్న ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలను సృజనాత్మకతను పదును పెట్టి ఫోటోలు తీయడంలో దిట్ట ప్రదీప్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ ఓ రామచంద్ర రాజు,తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారు నీలి పద్మమ్మకు లక్ష చెక్కు అందజేసిన ఎమ్మెల్యే




**నారాయణపేట,ఆగస్టు19(సూర్యరేఖ)**నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లని ర్మాణంలో భాగంగా నీలి పద్మమ్మ అనే లబ్ధిదారురాలికి బేస్మెంట్ పూర్తి అయిన సందర్భంగా 1లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అందజేశారు.అందులో భాగంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జాజాపూర్ గ్రామం లో 14 ఇళ్లకు బేస్మెంట్ డబ్బులు విడుదల చేయబడ్డాయని ఎమ్మెల్యే తెలిపారు.మిగతా లబ్ధిదారులకు త్వరగా నిర్మాణం పూర్తి చేసుకుంటే డబ్బులు వస్తాయని అన్నారు.అంతకుముందు జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శనను ఎమ్మెల్యే సందర్శించడం జరిగింది.అలాగే ప్రభుత్వ పాఠశాలలకు మంజూరు అయిన వంట పత్రాలను పంపిణీ చేశారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ వేడుకలను జరుపుకోవాలి

రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్

**నిజాంపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** వినాయకచవితి పండుగ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ ఈ సందర్భంగా మంగళవారం పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వినాయక చవితి మండప నిర్వహకులను ఉద్దేశించి మాట్లాడుతూ. వినాయక మండపం ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. వినాయకుల ఊరేగింపులో తప్పకుండా పోలీస్ అనుమతి పొందాలని ప్రతి గణపతి మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే ఇబ్బందులు తలెత్తవన్నారు. మండపాల వద్ద ఇద్దరిని వాలంటీర్లు ఏర్పాటు చేసుకోవాలని,ఏదైనా అత్యవసర తక్షణ సాయం అవసరమైనప్పుడు 100కు డయల్ చేయాలన్నారు. వినాయక నిమజ్జనం సమయంలో ఎలాంటి డీజీలకు పర్మిషన్ లేదని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన




చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్,హెడ్ కానిస్టేబుల్ మురళీధర్,రైటర్ రాజు, కానిస్టేబుల్ మహేష్ ఆమని,మానస,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్అజీజ్,వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ మావురం రాజు,రంజిత్ గౌడ్,పన్యాల వెంకటరెడ్డి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,నాయిని లక్ష్మణ్,ప్రశాంత్ గౌడ్ గ్రామస్తులు చలమేటి నాగరాజు ఇక్బాల్ తలహా తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్



**రామాయంపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ హెచ్చరికలు జారీ చేశారు.వర్షాల కారణంగా చెరువులు,కుంటలు,అలుగులు పొంగిపోర్లే పరిస్థితి నెలకొన్నందున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు దాటేందుకు ప్రయత్నించవద్దని ఆయన సూచించారు.దూరప్రయాణం చేసే వాహనదారులు రోడ్లపై జాగ్రత్తలు తీసుకోవాలని,చిన్నపిల్లలను చెరువుల దగ్గరికి వెళ్లనీయకుండా తల్లిదండ్రులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు.చెరువుల్లో చేపలు పట్టే ప్రయత్నం చేయడం వల్ల పిల్లలు నీటిలో జారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారు తక్షణం సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు.వర్షాల కారణంగా గాలివానలు వీచి విద్యుత్ వైర్లు తెగిపడే ప్రమాదం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ స్తంభాలను తాకరాదని ఆయన ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అత్యవసరమైతేనే ఇళ్ల నుండి బయటకు రావాలని,లేకపోతే బయటకు రాకూడదని సీఐ వెంకటరాజాగౌడ్ స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ యంత్రాంగం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి,ఆగస్టు19(సూర్యరేఖ)** ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలో గతంలో పెద్ద వాగు పైన కూలిన వంతెనను,కల్వర్టు ప్రాంతాలను మంగళవారం మండల తహశీల్దార్ పి.సతీష్ కుమార్ శర్మతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ. వరద పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.24 గంటలు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రతీ వర్షాకాలం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళే రైతులు,వ్యవసాయ కూలీలు



ప్రమాదకర పరిస్థితుల్లో వాగు దాటడం జరుగుతుందని,రాకపోకలకు ఇబ్బందిగా మారిందని పశువులు వాగు దాటే క్రమంలో నీటి ప్రవాహంలో మునిగి పైపుల్లో ఇరుక్కుని పశువులు మృతి చెందుతున్నాయని, అందుగులపేట గ్రామ ప్రజలు తమ ఆవేదనను జిల్లా కలెక్టర్ కు తెలుపగా వర్షాలు తగ్గుముఖం పట్టాక కూలిన బ్రిడ్జిని తొలగి స్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ కడారి జీవన్ కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, తిరుపతిరెడ్డి కార్యదర్శి వీరేందర్,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షాకాలం..విద్యుత్తో పైలం..

**ప్రకృతి వైపరీత్యాలు,పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదాలు..**
**వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తప్పనిసరంటున్న అధికారులు..**
**అప్రమత్తతే రక్ష..**





**చేగుంట,ఆగస్టు19(సూర్యరేఖ)** వానాకాలం వచ్చిందంటే విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి.కరెంటు విషయంలో అదమరిస్తే ప్రమాదాలు కొనితెచ్చుకున్నట్టే.. వ్యవసాయదారులు విద్యుత్ బోరుబావులు, కాలువల వద్ద మోటర్లు ఏర్పాటు చేసి పంట సాగు చేస్తున్నారు.ఈ సమయంలో మోటార్ల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాద బారిన పడకుండా ఉండవచ్చు..ప్రైవేట్ వ్యక్తుల సహాయంతో వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫీజ్,లు లైన్ మార్పిడి వంటి మరమ్మతులను చేయకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సమయంలోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నాయి.

**విద్యుత్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

తమ పంట పొలాల వద్ద విద్యుత్ తీగలు కిందకు వాలి ఉన్నా..లూజ్ గా ఉన్న వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలి.. పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఏబి స్విచ్ పూర్తిగా నిలిచిపోకపోతే విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉంది.ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేయవలసి వస్తే తప్పనిసరిగా విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించి వారితోనే మరమ్మతులు చేయించుకోవాలి..ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి.. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా పాత భవంతులు, రేకుల షెడ్లలో నివసించేవారు. ఇంట్లో విద్యుత్ తీగలతో జాగ్రత్త వహించాలి.. విద్యుత్ మోటర్ల వద్ద విద్యుత్ సరఫరా లోపం ఉంటే ఎలక్ట్రిషియన్ తో సరి చేయించుకోవాలి..విద్యుత్ పై పరిజ్ఞానం లేకుండా సొంతంగా మోటార్లను ముట్టుకోవద్దు.. విద్యుత్ స్తంభం నుంచి మోటారుకు కరెంటు నేరుగా సరఫరా కాకుండా మధ్యలో ఫీజు బాక్స్ స్టార్టర్ తప్పనిసరిగా ఉండాలి..విద్యుత్ సరఫరాలో లో- ఓల్టేజ్ దృష్టిలో ఉంచుకొని సరైన ఫీజు వేయాలి.. మోటార్ వద్ద ఫీజులు ఇండికేటర్ బల్బులు స్టార్టర్ ను ఒక చెక్కపై బిగించుకోవాలి..ఎట్టి పరిస్థితుల్లోనూ ఇనుప డబ్బాలపై బిగించకూడదు.. మోటార్ పనిచేయని సమయాల్లో చేతితో దాన్ని తాకకూడదు..టెస్టర్ను ఉపయోగించి మాత్రమే పరీక్షించాలి..విద్యుత్ స్తంభాల నుంచి వ్యవసాయ మోటారుకు మధ్య ఎక్కువ దూరం ఉండకుండా చూసుకోవాలి.. ఎక్కువ దూరం ఉంటే గాలులు వచ్చినప్పుడు వాటి మధ్య ఉండే సర్వీస్ వైరు వదులై మోటర్ మీద ప్రభావం చూపుతుంది.రైతులు ఉపయోగించే విద్యుత్ ఉపకరణాలను విద్యుత్ శాఖ నిబంధనల మేరకు వినియోగించుకోవాలి.. తాత్కాలిక కనెక్షన్లతో మోటర్లు నడపకూడదు.

**చేయకూడని పనులు..**

వర్షం పడుతుంటే విద్యుత్ స్తంభాలను తాకొద్దు.. నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లొద్దు.. తడిచేతులతో,తడి బట్టలతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దు.. స్విచ్ బోర్డులు పిల్లలకు అందనంత ఎత్తులో ఉంచాలి.. స్తంభం, ట్రాన్స్ఫార్మర్,ఎర్త్ వైర్ల వద్ద మూత్ర విసర్జన చేయొద్దు..భవన నిర్మాణ పనులు చేసేటప్పుడు విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి.కరెంటు సరఫరా లేదని..నేరుగా విద్యుత్ మరమ్మతులు చేయరాదు..

**ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే ఎక్స్ గ్రేషియా..**

విద్యుత్ ప్రమాదాల వల్ల మరణిస్తే మనుషులకు రూ. 5 లక్షలు,మూగజీవాలకు రూ. 7 వేల నుంచి రూ. 40 వేల వరకు ఎక్స్ గ్రేషియా అందజేస్తారు. దీని కోసం మృతుడి మరణ ధ్రువీకరణ పత్రం,ఎఫ్ఐఆర్ కాపీ,పోస్టుమార్టం రిపోర్ట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు జిరాక్స్ తో సంబంధిత సెక్షన్ ఏఈకి,సంబంధిత విద్యుత్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి.ఈ దరఖాస్తుల పై డీఈ (డివిజనల్ ఇంజినీర్) ఆధ్వర్యంలో ప్రాథమిక విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తారు.


**జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి..**
**చేగుంట విద్యుత్ శాఖ ఏఈ సంపత్ కుమార్**

పంట పొలాల్లో విద్యుత్ సమస్యలు వస్తే సంబంధిత ఏఈ కానీ,లైన్మెన్ కు కానీ సమాచారం ఇచ్చి



మరమ్మతులు చేయించుకోవాలి..ప్రైవేట్ ఎలక్ట్రిషన్లను ఆశ్రయించి ప్రమాదాలను కోరి తెచ్చుకోవద్దు.మీ ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది స్పందించకపోతే మీ సమీపంలోని విద్యుత్ శాఖ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలి.ప్రమాదాల నివారణకై విద్యుత్ శాఖ భద్రతాపరమైన సలహాలు,సూచనలు తప్పక పాటించాలి.వర్షం ఉరుములు మెరుపులు వస్తున్నప్పుడు టీవీ,ఫ్రిజ్ కంప్యూటర్స్,ఏసీ స్విచ్లు ఆఫ్ చేయాలి.లేకుంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంది. ప్రతి ఒక్కరూ విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలి.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు..



**రామాయంపేట,ఆగస్టు19(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో టీపీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాతరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో నలుగురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలను గుర్తించి వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సీఎంఆర్ఎఫ్ క్రింద చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ముఖ్యమంత్రి వర్యులకు,ఎమ్మెల్యే రోహిత్ రావుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి,పార్టీ నాయకులు అల్లాడి వెంకటేష్,చిలుక గంగాధర్,రేవెల్లి వినయ్ సాగర్,చింతల స్వామి,మామిడి సిద్ధరాములు,గడ్డం సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..

**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,ఆగస్టు19(సూర్యరేఖ)** గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ లోని పత్తికొండ హనుమాన్ సాగర్,ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ గణేష్ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వైస్ ప్రెసిడెంట్ తో కలిసి పరిశీలించి పాలు సూచనలు చేశారు.వారితో పాటు వివిధ పార్టీల నాయకులు,గణేష్ మండపాల నాయకులు,జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,ఈఈ నరేందర్ గౌడ్,ఏసిపి శ్రీనివాస్,ట్రాఫిక్ ఏసిపి బాలాజీ,సిఐ క్యాస్ట్రో రెడ్డి,వివిధ నాయకులు,వివిధ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాం..

**1104 యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయిబాబ**
**విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం రీజినల్ నూతన కార్యవర్గం..**
**రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ 1104 యూనియన్ అధ్యక్షులుగా బాబురావు**



**రాజేంద్రనగర్,ఆగస్టు19(సూర్యరేఖ)** విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని 1104 యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయిబాబా అన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ 3వ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా మాట్లాడుతూ... విద్యుత్ ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని కోరారు.

**రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ 1104 యూనియన్ నూతన కమిటీ ఎన్నిక...**

రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజేందర్,రాష్ట్ర ముఖ్య సలహాదరు జనార్దన్ రెడ్డి,డిస్కమ్ అధ్యక్షులు వేణు, డిస్కమ్ అదనపు కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ నూతన అధ్యక్షుడిగా జీవి.బాబురావు రీజినల్ కార్యదర్శులుగా ఏం.లక్ష్మీనారాయగౌడ్,రీజినల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈ.శ్రీనివాస్,రీజినల్ అడిషనల్ కార్యదర్శిగా బాసూనాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కందుకూర్ రాజేంద్రనగర్,షాద్ నగర్,ఎంఆర్ టి సర్కిల్ యూనిట్ నాయకులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాశ్వత కల్వర్టు నిర్మించండి





## మున్సిపల్ డీఈకి భాగ్యనగర్ కాలనీ వాసుల వినతి

**మందమర్రి,ఆగస్టు19(సూర్యరేఖ)** శిలావస్థకు చేరిన కల్వర్టును తొలగించి,నాలాకు సరిపడ శాశ్వత కల్వర్టు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని భాగ్యనగర్ కాలనీవాసులు కోరారు.ఈ మేరకు ఆస్తి నష్టం,ప్రాణనష్టం సంభవించకముందే శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన కల్వర్టును త్వరితగతిన నిర్మించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ డిఈ సుమతికి భాగ్యనగర్ కాలని వాసులు లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు.గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి వర్షపు నీరు రైల్వే స్టేషన్ రోడ్ వైపు ఉధృతంగా ప్రవహించి భాగ్యనగర్ కాలనీ నీట మునిగింది.భాగ్యనగర్ కాలనీకి చెందిన నాలాపై తాత్కాలికంగా పైపులతో కల్వర్టు నిర్మించడంతో కల్వర్టు సైజు చిన్నగా ఉండి నాలా పెద్దగా ఉండడంతో నీళ్లు సరిగా బయటికి వెళ్లలేక కల్వర్టుపై నుంచి వర్షపు నీరు ప్రవహిస్తూ కోతకు గురై రాకపోకలకు ప్రమాదకరంగా మారింది.గత మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు కల్వర్టు సమీపంలోని ఇండ్లు నీట మునిగాయి.ఇంటి సామాను తడిచి ఆస్తి నష్టం సంభవించడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు వర్షాలకు మునిగిన ఇండ్లను పరిశీలించిన ఆయన వరదకు కారణమైన ఆ నాలాపై సరిపడ శాశ్వత కల్వర్టును వెంటనే నిర్మిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.








# ఫన్నీగా 'బిగ్‌బాస్ 9' అగ్నిపరీక్ష ప్రోమో

ఇప్పటివరకు బిగ్‌బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. వచ్చే నెల 7 నుంచి కొత్త సీజన్ ప్రారంభం కానుంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి సామాన్యులకు ఎక్కువగా తీసుకునే ఉద్దేశంతో అగ్నిపరీక్ష పేరుతో పోటీ పెడుతున్నారు. రెండు వారాల పాటు సాగనున్న ఈ పోటీలో పలు గేమ్స్ పెట్టి చివరగా ముగ్గురు సామాన్యులని ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలోనే తొలి ఎపిసోడ్‌కి సంబంధించిన ప్రోమోని రిలీజ్ చేశారు. అగ్నిపరీక్ష షోకి శ్రీముఖి యాంకర్ కాగా.. గత సీజన్లలో పాల్గొన్న అభిజిత్, నవదీప్, బింధుమాధవి జడ్జిలుగా వ్యవహరిస్తారు. మొత్తం 45 మంది సామాన్యులకు పలు పోటలు పెట్టి చివరగా ముగ్గురుని ఎంపిక చేస్తారు. తొలి ఎపిసోడ్ ప్రోమో బట్టి చూస్తుంటే ఇది కూడా ఎంటర్‌టైనింగ్‌గానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా యాంకర్, జడ్జిలని చూసేసరికి చాలామంది కాస్త మొహమాటపడుతుంటారు. అగ్నిపరీక్షలో మాత్రం జడ్జిలతో మాట్లాడుతూ, యాంకర్ శ్రీముఖికి కౌంటర్స్ ఇస్తూ సామాన్యులు బాగానే ఫన్నీగా ఉన్నారు. ఈ ప్రోమోలో ఇద్దరమ్మాయిలు, ఓ అబ్బాయి వచ్చాడు. వాళ్లతో శ్రీముఖి-నవదీప్-బింధుమాధవి చేసిన సందడి ప్రోమోలో చూడొచ్చు. ఆగస్టు 22 నుంచి సెప్టెంబరు 5 వరకు ఈ అగ్నిపరీక్ష గేమ్ షో ఉండనుంది.




## ఎ కూలీ చిత్రాన్ని అందుకుంటుందా..?

## తారక్, హృతిక్ రోషన్ వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఇవే

టాలీవుడ్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ ఇచ్చిన చిత్రం వార్ 2  అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్  మరో లీడ్ రోల్‌లో నటించాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటించిన ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా మేకర్స్ వార్ 2 వరల్డ్ వైడ్ తాజా వసూళ్లను ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. వార్ వరల్డ్‌వైడ్‌గా రూ.300.50 కోట్లు గ్రాస్ రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.240 కోట్లు వసూళ్లు చేయగా.. ఓవర్సీస్‌లో రూ.60.50 కోట్లు రాబట్టింది. అయితే వార్ 2తోపాటే విడుదలైన కూలీ సినిమా కలెక్షన్లతో పోలిస్తే ఈ ఫిగర్ తక్కువే. కూలీ వరల్డ్‌వైడ్‌గా రూ.404 కోట్లకుపైగా వసూళ్లతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. మరి కూలీ సినిమా వసూళ్లను వార్ 2 చేరుకుంటుందా..? అనేది చూడాలి. వార్ 2 %=ఖీ ూజూఎ ఖఅఅజవతీంవ%లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వచ్చిన ఆరో సినిమా వార్ 2. మరి సెకండ్ వీక్‌లో వార్ 2 బాక్సాఫీస్ వసూళ్లు ఎలా ఉంటాయో తెలియాలంటే వెయిట్ చేయాల్సిందే.

# సితార పోస్ట్ వైరల్.. ఇంతకీ ఏమైంది?

ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అన్ని రకాల ఫ్లాట్‌ఫామ్స్‌లో కనిపిస్తున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల మంచి ఉన్నట్లే చెడు కూడా బోలెడంత ఉంది. ఫేక్ అకౌంట్ల బాధ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు, వాళ్ల పిల్లలు వీటి బారిన పడుతుంటారు. ఇప్పుడు మహేశ్ బాబు కూతురు సితారకు కూడా అలాంటి అనుభవమే ఎదురైనట్లు ఉంది. దీంతో ఓ పోస్ట్ పెట్టింది. క్లారిటీ ఇచ్చింది. 'నా పేరు మీద పలు ఫేక్ అకౌంట్స్ ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ఫ్రెండ్స్, ఫ్యామిలీ.. నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే అకౌంట్ ఉంది. ఇదే నా అఫీషియల్. ఏదైనా చెప్పాలనుకుంటే దీని ద్వారా చెబుతా. వేరే ఏ సోషల్ మీడియాలోనూ నాకు ఖాతా లేదు' అని సితార ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరి సితారకు ఈ మధ్య కాలంలో ఫేక్ అకౌంట్స్ వల్ల ఏదైనా సమస్య ఎదురైందేమోనని అనిపిస్తుంది. లేదంటే సడన్‌గా ఇప్పుడెందుకు ఈ పోస్ట్ పెడుతుంది? సితార విషయానికొస్తే క్లాసికల్ డ్యాన్స్ లాంటివి నేర్చుకుంటుంది. ప్రస్తుతానికైతే టీనేజర్. నటి అవుతానని గతంలో ఓసారి చెప్పింది. మరి ఎప్పుడు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుందో చూడాలి? మహేశ్ బాబు విషయానికొస్తే రాజమౌళితో సినిమా చేస్తున్నారు. పదిరోజుల క్రితం మహేశ్ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్డేట్ వస్తుందని అభిమానులు ఎదురుచూశారు కానీ నవంబరులోనే అలాంటివి ఉంటాయని రాజమౌళి క్లారిటీ ఇచ్చారు.



Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,